జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 93 విశాఖపట్నం శుక్రవారం 18 డిసెంబర్ 2020 8 పేజీలు వెల : 5.00

### నెల రోజుల ముందే

# సంక్రాంతి వచ్చింది

## ముఖ్యమంత్రి సీఎం జగన్



**విజయవాడ, డిసెంబర్ 17 (ప్రజా పాలన) :** మహిళా అభ్యుదయంలో మరో చరిత్రకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ నెల రోజుల ముందే వచ్చిందా అన్నట్లు ఉందని తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం ఏర్పాటు చేసిన బీసీ సంక్రాంతి వేడుకల్లో సీఎం జగన్ పాల్గొన్నారు. వేదిక మీదకు చేరుకొని జ్యోతిరావ్ పూలే, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఇదే వేదికపై 18 నెలల క్రితం సీఎంగా ప్రమాణ స్వీకారం చేశానని తెలిపారు. బీసీ కార్పొరేషన్లలో అత్యధిక శాతం నా అక్కాచెల్లెమ్మలే ఉండటం సంతోషంగా ఉందన్నారు. వెనుకబడిన వర్గాలకు ఈ స్థాయిలో పదవులు దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని, అందులోనూ సగభాగం మహిళలకు ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదన్నారు.

'బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదు, మన సంస్కృతికి వెన్నుముక కులాలు. గత ప్రభుత్వం వెనుకబడిన కులాల వెన్నుముక విరిచిన పరిస్థితిని చూశాం. ఎన్నికల హామీల్లో ఇచ్చిన నిలబెట్టుకుంటూ వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చాం. ఎన్నికల మ్యానిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావిస్తాను. అయిదుగురు డిప్యూటీ సీఎంలలో నలుగురు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందినవారే. కేబినెట్ కూర్పులో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 60 శాతం పదవులు ఇచ్చాం. శాసనసభ స్పీకర్ కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారే. 4 రాజ్యసభ సీట్లలో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాం.' అని తెలిపారు.

**కార్పొరేషన్లలో సమూల మార్పులు రావాలి**

'నామినేటెడ్ పదవులు, పనుల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాం. మీ సామాజిక వర్గంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా బాధ్యత తీసుకోవాలి. రాకీయాలకు సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు. టీడీపీ అధికారంలో ఉండగా కార్పొరేషన్లను నిర్వీర్యం చేసింది. కార్పొరేషన్లలో సమూల మార్పులు రావాలి. రాజకీయాల ప్రసక్తి లేకుండా అర్హులందరికీ సంక్షేమం అందాలి. ఆ బాధ్యతను మీరందరూ స్వీకరించాలి. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం. 18 నెలల్లోనే 90శాతానికి పైగా హామీలను నెరవేర్చాం. టీడీపీ హయాంలో ఐదేళ్లలో బీసీలకు చేసిందేమీలేదు. 18 నెలల్లోనే బీసీల సంక్షేమం కోసం రూ.38,519 కోట్లు ఖర్చు చేశాం. రైతు భరోసా ద్వారా బీసీలకు రూ.6140 కోట్లు పెట్టుబడి సాయం అందించాం. సున్నా వడ్డీ పథకం ద్వారా 7.14 లక్షల బీసీ కుటుంబాలకు లబ్ధి. ఈనెల 25న 31లక్షల మందికి పైగా

మిగతా 2లో..

## నింగికెగిసిన పీఎస్ఎల్వీ సీ-50 రాకెట్



**సూళ్లూరుపేట, డిసెంబర్ 17 (ప్రజాపాలన) :** శ్రీహరికోట సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఈ రోజు 3.41 గంటలకు పీఎస్ఎల్వీ సీ-50 ఉపగ్రహ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. 1410 కిలోల బరువుగల కమ్యూనికేషన్ శాటిలైట్లను నింగిలోకి మోసుకెళ్లింది. నాలుగు దశల రాకెట్ ప్రయాణాన్ని 20.11 సెకన్లలో ప్రయోగం ముగిసేటట్లుగా శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారు. సీఎంఎస్-01 కమ్యూనికేషన్ శాటిలైట్‌ను నింగిలోకి ఇస్రో పంపింది. సీ-బ్యాండ్ సేవల విస్తరణకు సీఎంఎస్-01 దోహదపడనుంది. ఏడేళ్లపాటు సేవలందించనుంది. జిశాట్-12 స్థానాన్ని సీఎంఎస్-01 శాటిలైట్ భర్తీ చేయనుంది. సీఎంఎస్ -01 దేశానికి చెందిన 42వ కమ్యూనికేషన్ ఉపగ్రహం కాగా, పీఎస్ఎల్వీ సీ-50 ప్రయోగం మొదటి దశ విజయవంతం అయ్యింది.

**ఇస్రో చైర్మన్ హర్షం..**

పీఎస్ఎల్వీ సీ-50 రాకెట్ ప్రయోగం విజయవంతంపై ఇస్రో చైర్మన్ కే శివన్ హర్షం వ్యక?ం చేశారు. ఆయన ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. శాటిలైట్ అద్భుతంగా పని చేస్తోందని, నాలుగు రోజుల్లో నిర్ణీత స్లాట్‌లో ప్రవేశపెడతామని శివన్ పేర్కొన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)

మిగతా 2లో..

## నేటి అర్ధరాత్రి వరకు వెబ్ ఆప్షన్లకు గడువు

**విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్**



**అమరావతి, డిసెంబర్ 17, (ప్రజా పాలన) :** ఉపాధ్యాయ బదిలీల్లో వెబ్ ఆప్షన్లను రేపు(శుక్రవారం) అర్ధరాత్రి వరకూ నమోదు చేసుకోవచ్చని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. 18 తేదీ అర్ధరాత్రి నుంచి వెబ్ ఆప్షన్ల ఫ్రీజింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొత్తం 16 వేల పోస్టులు బ్లాక్ చేశామని పేర్కొన్నారు. బ్లాకింగ్ ప్రక్రియ లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా 4008 పోస్టులు భర్తీ కాకుండా నిలిచిపోయే పరిస్థితి ఉందని ఆయన వివరించారు. మొత్తంగా ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియ కోసం 74, 418 మంది ఐచ్ఛికాలను ఇచ్చారని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలతో విధానపరమైన నిర్ణయాలపై చర్చకు సిద్ధమని ఆయన

మిగతా 2లో..

## అమరావతి శంకుస్థాపన ప్రదేశానికి చంద్రబాబు

### పోలీసులతో వాగ్వాదానికి దిగిన అచ్చెన్నాయుడు

**విజయవాడ డిసెంబర్ 17, (ప్రజా పాలన) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం అమరావతి శంకుస్థాపన ప్రదేశాన్ని సందర్శించారు. చంద్రబాబు ఉద్దండరాయునిపాలెంకు వస్తుండడంతో పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. సభా ప్రాంగణానికి వెళ్లనివ్వకుండా రూట్ మార్చారు. జనభేరీ సభకు కొద్ది దూరంలో చంద్రబాబు కాన్వాయ్ను నిలిపివేశారు. దీంతో ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. శంకుస్థాపన ప్రదేశానికి వెళ్లేందుకు చంద్రబాబు ఒక్కరికే అనుమతి ఇస్తున్నట్లు చెప్పారు. దీంతో రాజధాని శంకుస్థాపన ప్రదేశానికి కాలినడకనే చంద్రబాబు వెళ్లారు. పోలీసుల తీరుపై టీడీపీ నేతలు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ సభకు అనుమతి ఉన్నా పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారంటూ తెలుగు తమ్ముళ్లు కన్నెర్రజేస్తున్నారు. కాలినడకనే వెళ్లిన చంద్రబాబు.. శంకుస్థాపన ప్రదేశానికి శిరస్సు వంచి నమస్కరించారు. శంకుస్థాపన ప్రదేశంలో జై అమరావతి అంటూ రాజధాని రైతులు, జేఏసీ నేతలు నినాదాలు చేశారు. ఈ సభకు వేల సంఖ్యలో రాజధాని గ్రామాల రైతులు, మహిళలు, నేతలు హాజరయ్యారు. ఆకుపచ్చ కండువా, ఆకుపచ్చ వస్త్రాలు ధరించి రైతులు, మహిళలు సభకు విచ్చేశారు. మొత్తం 30వేల మంది వరకు హాజరవుతారని జేఏసీ నేతలు ఇంకా అంచనా వేసారు.

## 'ఓటుకు కోట్లు' కేసులో కీలక పరిణామం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (ప్రజా పాలన) :** ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు నాయుడిని ముద్దాయి గా చేర్చాలంటూ దాఖలైన పిటిషన్‌ని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బాబ్డే నేతృత్వం లోని ధర్మాసనం గురు వారం విచారించింది. వేసవి సెలవుల తర్వాత వచ్చే ఏడాది జూలై 14న దీన్ని విచారణ చేస్తామని కోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. 'ఓటుకు కోట్లు కేసు ఛార్జ్‌షీట్‌లో చంద్రబాబు పేరును 37 సార్లు ప్రస్తావించారు. అయినా ఆ కేసులో ఏసీబీ చంద్రబాబును ముద్దాయిగా చేర్చలేదు' అని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ కేసులో చంద్రబాబు పేరు చేర్చి సీబీఐ దర్యాప్తు జరపాలని కోర్టును అభ్యర్థించారు. రాజకీయ నేతల కేసులను త్వరితగతిన విచారణ జరపాలని ఇటీవలే సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే.

## హెరిటేజ్‌కు అన్ని కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?

### చంద్రబాబుపై మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని ధ్వజం

వివరాలు 2లో..

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS
20
SNEHA MACS
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 32,300 మందిసభ్యులతో 40 కోట్ల టర్నోవర్‌తో ప్రగతి పథంలో దూసుకుపోతున్న సంస్థ
స్నేహక్లబ్ 20 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భగా
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు కానుకగా
మీ డిపాజిట్ 6 సం|| కే రెట్టింపు (Double)
డిపాజిట్ మీద 6 సం||లు కాలపరిమితి తప్పనిసరి
For further details contact
8886699256, 7036355522,
9948725373, 8886699235
కార్పొరేట్ ఆఫీస్: 6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004
రిజిస్టర్ నెం. AMC/VSP/DCO/2008/2446 DATED 07-03-2008
మెయిన్ ఆఫీస్: డోర్ నెం.50-61-3,
సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-16

## కడప జిల్లాలో తీవ్ర విషాదం

### పెన్నా నదిలో ఏడుగురు యువకులు గల్లంతు



**కడప, డిసెంబర్ 18 (ప్రజాపాలన) :** కడప జిల్లా సిద్ధవటంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. పెన్నానదిలో ఈతకు వెళ్లి ఏడుగురు గల్లంతయ్యారు. సిద్ధవటం దిగువపేటకు చెందిన వెంకట శివ తండ్రి చంద్రశేఖర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. వెంకట శివ ఫ్రెండ్స్ 10 మంది పెన్నానది వద్దకు వెళ్లారు. వారిలో శివ, మరో ఏడుగురు కలసి పెన్నా నదిలోస్నానాలకు దిగారు. దీంతో వారంతా ఒక్కసారిగా నీటిలో మునిగిపోయారు. నీటి ప్రవాహం నుంచి శివ ప్రాణాలతో బయటపడ్డాడు. మిగిలిన ఏడుగురు గల్లంతయ్యారు. గల్లంతైన వారు తిరుపతికి చెందిన వారుగా తెలిసింది. శివ ఇంట్లోకార్యక్రమం కోసం వారు వచ్చారు. గల్లంతైన వారు సోమశేఖర్, యశ్వంత్, జగదీష్, రాజేష్, సతీష్, షన్ను, తరుణ్‌గా గుర్తించారు. ఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. గజ ఈతగాళ్లతో కొనసాగుతున్న గాలింపు చర్యలు చేపట్టారు.

# నెల రోజుల ముందే సంక్రాంతి వచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నాం. 15 రోజులపాటు ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తారు. కోర్టు అనుమతి రాగానే లబ్ధిదారుల పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తాం.' అని సీఎం జగన్ పేర్కొన్నారు. "జగనన్న చేదోడు కింద 2.98 లక్షల మందికి రూ.298 కోట్లు అందించాం. ఆరోగ్య శ్రీతో 5.24 లక్షల మంది బీసీ కుటుంబాలకు లబ్ధి జరిగింది. వైఎస్ఆర్ పెన్షన్ కింద 18 నెలల్లో రూ.25వేల కోట్లు ఖర్చు చేశాం. వైఎస్ఆర్ పెన్షన్‌తో 61.94 లక్షల మందికి లబ్ధి చేకూరింది. 90.37 లక్షల మంది డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ అందించాం. ఆసరా, చేయూత పథకాలతో అక్కాచెల్లెమ్మలకు తోడుగా నిలిచాం విద్యాదీవెనతో 18.57 లక్షల మందికి రూ.3857 కోట్లు అందించాం. విద్యా కానుక పథకానికి రూ.648 కోట్లు ఖర్చు చేశాం. 42.34లక్షల మందికి లబ్ధి. గోరుముద్ద పథకంతో 32.52 లక్షల మంది విద్యార్థులకు మేలు జరిగింది. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణతో 30.16లక్షల మందికి లబ్ధి చేకూరింది. నాడు-నేడుతో ఆస్పత్రుల రూపురేఖలను పూర్తిగా మార్చుతున్నాం' అని సీఎం పేర్కొన్నారు.

# నేటి అర్ధరాత్రి వరకు వెబ్ ఆప్షన్లకు గడువు

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ ఫీజులు గత ఏడాది తరహాలోనే ఉండే అవకాశముందని, తుది నిర్ణయం త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ షెడ్యూలును రేపు ప్రకటిస్తామని మంత్రి సురేష్ వెల్లడించారు.

# నింగికెగిసిన పీఎస్ఎల్వీ సీ-50 రాకెట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పీఎస్ఎల్వీ రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్తోంది. రెండు టన్నులకు మించి బరువు కలిగిన అతి పెద్ద ఉపగ్రహాలను ఫ్రాన్స్, రష్యా అంతరిక్ష సంస్థల నుంచి ఇస్రో పంపిస్తోంది. అతిచిన్న విదేశీ ఉపగ్రహాలను పీఎస్ఎల్వీల ద్వారా ప్రయోగించి వాణిజ్యపరంగా ఇస్రోకు ఆదాయాన్ని తీసుకొచ్చేగనిగా మారింది. చంద్రయాన్, మంగళ్‌యాన్ లాంటి గ్రహాంతర ప్రయోగాలు, ఒకేసారి పది ఉపగ్రహాలు, 20 ఉపగ్రహాలు, ఆ తరువాత 104, మళ్లీ 38 ఉపగ్రహాలను సునాయాసంగా మోసుకెళ్లి అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టగలిగిన ఘనత పీఎస్ఎల్వీకే సొంతం. ఇప్పటి వరకు 51 పీఎస్ఎల్వీ రాకెట్లను ప్రయోగించగా అందులో రెండు మాత్రమే విఫలమయ్యాయి. గురువారం నాటి ప్రయోగంతో మరో కీలక ఘట్టానికి షార్ వేదికైంది. పీఎస్ఎల్వీ రాకెట్‌ను ఇస్రో రెండు రకాలుగా ఉపయోగిస్తోంది. తక్కువ బరువు కలిగిన ఉపగ్రహాలను తీసుకెళ్లేటప్పుడు స్ట్రాఫాన్ బూస్టర్లు లేకుండా చేస్తారు. దీన్ని కోర్ అలోన్ ప్రయోగమని ఇస్రో పరిభాషలో అంటారు. ఎక్కువ బరువు కలిగిన ఉపగ్రహాలను మోసుకెళ్లాలంటే అత్యంత శక్తివంతమైన స్ట్రాపాన్ బూస్టర్లతో చేస్తారు. ఈ తరహా ఎక్సెల్ స్ట్రాపాన్ బూస్టర్లతో ఇప్పటికి 21 ప్రయోగాలు చేశారు. ఇటీవలి కాలంలో రెండు స్ట్రాపాన్ బూస్టర్లతో చేసే ప్రయోగాన్ని పీఎస్ఎల్వీ క్యూఎల్, నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లతో చేసే ప్రయోగాన్ని పీఎస్ఎల్వీ డీఎల్ అనే పేర్లతో చేస్తున్నారు. వీటి ద్వారా కమ్యూనికేషన్ ఉపగ్రహాలు, రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలు (దూర పరిశీలన ఉపగ్రహాలు), చంద్రయాన్‌-1, మంగళ్‌యాన్ 1 లాంటి గ్రహాంతర ప్రయోగాలు, భారత క్షేత్రీయ దిక్సూచి వ్యవస్థ ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి పంపించి దేశ ప్రజలకు అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో పీఎస్ఎల్వీ అగ్రగామిగా ఉంది. ఎక్కువ ఉపగ్రహాలను మోసుకెళ్లి సూర్యానువర్తన ధ్రువకక్ష్యలో వివిధ రకాల కక్ష్యల్లో ప్రవేశపెట్టగలిగే సామర్థ్యం కలిగి ఉండే రాకెట్ కూడా ఇదే కావడం గమనార్హం.

**ఒకే ఆర్బిట్.. ఎనిమిది రకాల కక్ష్యలు**

ఒకే ఆర్బిట్‌లో ఎనిమిది రకాల కక్ష్యలను గుర్తించి ఎక్కువ ఉపగ్రహాలను తీసుకెళ్లిన ఘనత పీఎస్ఎల్వీదే. గతేడాది జనవరి 24న పీఎస్ఎల్వీ సీ 44 రాకెట్‌లో నాలుగో దశను ప్రయోగాత్మకంగా చేసి రెండు రకాల కక్ష్యల్లో మూడు ఉపగ్రహాలను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఆ ప్రయోగమిచ్చిన విజయంతో ఏప్రిల్ 1న పీఎస్ఎల్వీ సీ 45 ప్రయోగంలో నాలుగోదశ (పీఎస్ 4) ద్వారా మూడు రకాల కక్ష్యల్లో 29 ఉపగ్రహాలను విడివిడిగా ప్రవేశపెట్టగలిగారు. జనవరి 24న ప్రయోగించిన పీఎస్ఎల్వీ సీ 44 ద్వారా పీఎస్ - 4 దశలో సూర్యానువర్తన ధ్రువకక్ష్యలోనే ఎనిమిది రకాల కక్ష్యలను గుర్తించింది. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ఉపగ్రహాలను భూమికి 800 కిలోమీటర్ల ఎత్తు నుంచి 504 కిలోమీటర్లు తగ్గించుకుంటూ వస్తే 8 రకాల కక్ష్యల్లోకి ప్రవేశపెట్టే వీలుంటుందని గుర్తించింది పీఎస్ఎల్వీ రాకెట్టే కావడం గమనార్హం. పీఎస్ఎల్వీ సీ 45లోని పీఎస్ 4 దశ ముందుగా 753 కిలోమీటర్ల ఎత్తులోని సన్ సింక్రనస్ ఆర్బిట్‌లో ఈఎంఐ శాట్ అనే ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టాక పీఎస్ 4 దశను మండించి మళ్లీ కిందికి తీసుకొచ్చి 508 కిలోమీటర్ల ఎత్తులో కొన్ని ఉపగ్రహాలు, 505 కిలోమీటర్ల ఎత్తులో మరికొన్ని ఉపగ్రహాలను ప్రవేశపెట్టి అంతరిక్ష ప్రయోగాల్లో చరిత్ర సృష్టించింది కూడా పీఎస్ఎల్‌వీ రాకెట్టే కావడం గమనార్హం.

# ఇస్రో శాస్త్రవేత్తలకు సీఎం జగన్ అభినందనలు

**అమరావతి, డిసెంబర్ 17 (ప్రజాపాలన) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. పీఎస్ఎల్‌వీ సీ-50 రాకెట్ ప్రయోగం విజయవంతం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ ప్రయోగాలు విజయవంతం కావాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

**ఇస్రో మరో మైలురాయిని అధిగమించింది..**

పీఎస్ఎల్‌వీ సీ-50 రాకెట్ ప్రయోగాన్ని విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బీబీ హరిచందన్ అభినందించారు. అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో మరో మైలురాయిని అధిగమించిందని అన్నారు. కోవిడ్ సమయంలో కూడా ప్రయోగాలను విజయవంతం చేయడం ఇస్రో శాస్త్రవేత్తల అంకిత భావానికి నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్‌లో ఇస్రో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని గవర్నర్ ఆకాంక్షించారు.

# జనభేరి సభకు హాజరైన డా.చదలవాడ అరవింద బాబు







**అమరావతి, డిసెంబర్ 17 ప్రజాపాలన :** నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతినే కొనసాగించాలని అమరావతి రాజధాని పరిరక్షణ మహోద్యమం 1 సంవత్సర కాలం (366 రోజులు) పూర్తి అయిన సందర్భంగా రాజధాని ప్రాంతములోని రాయపూడి గ్రామములో రాజధాని అమరావతి రక్షణకై - జనభేరి కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు తదితరులు హాజరయ్యారు.

# అమరావతి ఉద్యమానికి మద్దతుగా నరసరావుపేట టీడీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ












**నరసరావుపేట. ప్రజాపాలన :** అమరావతి రాజధానిగా కొనసాగించాలని రైతులు చేపడుతున్న ఉద్యమం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ భారీ ర్యాలీ నిర్వహించింది. నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమై కోట సెంటర్ మీదగా ఆందోళన చేపట్టారు. కొంత సేపు రాస్తారోకో నిర్వహించగా అనంతరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సంవత్సరం నుంచి రైతులు ఉద్యమం చేపడుతున్న ప్రభుత్వం వ్యవహరించటం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం.అమరావతి అంటే లక్ష కోట్ల సంపద సృష్టి కి కేంద్రం. జగన్ మూడు ముక్కలాట రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకం, రాష్ట్రం కోసం వేలాది ఎకరాల త్యాగం చేసిన రైతులకు అండగా ఉంటాం,తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. వందలాది మందితో బయలుదేరి వెళ్లిన టీడీపీ శ్రేణులు,జేఏసీ నాయకులు. తద్వారా రాయపూడిలో జరిగిన జన భేరి సభకు హాజరై అమరావతి అమర వీరులకు నివాళులర్పించారు

# హెరిటేజ్‌కు అన్ని కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?

## చంద్రబాబుపై మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని ధ్వజం



**తాడేపల్లి, ప్రజాపాలన :** ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తీరుపై మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పౌర సరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ, చంద్రబాబుది ఫేక్ జాతీయ పార్టీ అని, ఆయన ఫేక్ జాతీయ అధ్యక్షుడని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌లో ఓడిపోయి ఎన్టీఆర్ కాళ్ల దగ్గర చేరి ఆయనకే వెన్నుపోటు పొడిచారని నిప్పులు చెరిగారు. "అమరావతి పేరుతో గ్రాఫిక్స్ చూపించి రైతులను మోసం చేశారు. 14 ఏళ్లు అధికారంలో ఉండి దుర్గమ్మకు ఎప్పుడైనా పట్టువస్త్రాలు సమర్పించారా?. చంద్రబాబు ఇంద్రకీలాద్రిపై క్షుద్రపూజలు చేయించారు. దుర్గమ్మ శాపంతోనే చంద్రబాబు 23 సీట్లకు పరిమితమయ్యారు. దుర్గమ్మ చల్లగా చూసింది కాబట్టే.. వైఎస్ జగన్ సీఎం అయ్యారు. మంగళగిరిలో లోకేష్‌ను ఓడించారు. రాబోయే ఎన్నికల్లో కుప్పంలో బాబును ఓడిస్తారు. చంద్రబాబుకు సిగ్గు, శరం లేదు. హెరిటేజ్ కోసం సహకార వ్యవస్థను నాశనం చేశారు. హెరిటేజ్‌కు అన్ని కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?. చంద్రబాబు పందికొక్కులా గ్రామీణ పేద మహిళల డబ్బులు దోచేశారని" మంత్రి కొడాలి నాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**చంద్రబాబుకు తగిన శాస్తి జరుగుతుంది: పేర్ని నాని**

మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ.. దేవుళ్లతో నాటకాలు ఆడితే తగిన శాస్తి జరుగుతుందన్నారు. ఎవరైనా భూదేవితో నాటకాలు ఆడితే మట్టిగొట్టుకు పోతారని దుయ్యబట్టారు. తాము పేదలకు సాయం చేస్తుంటే.. అడ్డుకునేవారు రైతులెలా అవుతారని పేర్ని నాని ప్రశ్నించారు. పేదలకు 'సాయం చేస్తుంటే అడ్డుపడుతోంది చంద్రబాబు చౌదరే. చంద్రబాబుపై ఉన్న అన్ని స్టేలు ఎత్తివేసే రోజు త్వరలోనే వస్తుందని" మంత్రి పేర్ని నాని అన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ




**వేటపాలెం, ప్రజాపాలన:** రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం ఆధ్వర్యంలో రోటరీ కమ్యూనిటీ హల్ నందు గురువారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ చలి కాలంలో అనాధాలు చలికి ఇబ్బంది పడకూడదని ఆర్టీఎన్ నారాయణ నాగభూషణం దాతృత్వంతో సుమారు 40 మంది పేదలకు, అనాధాలకు, యాచకులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. దాతృత్వం చాటిన నారాయణకు రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం తరుపున ధన్యవాదాలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ ఖదీర్ బాషా, నరసింహారావు, మార్కండేయులు, బ్రహ్మం, దుర్గారెడ్డి, బుజ్జి, కొత్త వాసు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి









**నరసరావుపేట. ప్రజాపాలన :** మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , డిసిఎంఎస్ చైర్మన్ క్రిస్టినా , మార్కెట్ యార్డ్ చైర్మెన్ హనీఫ్ ,గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ సలహాదారులు చల్లా నారపరెడ్డి మరియు అధికారులు రైతులు పాల్గొన్నారు.

# అమరావతి దీక్షలకు మద్దతుగా టీడీపీ ర్యాలీ

**పత్తికొండ డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** అమరావతి రైతులు దీక్ష నేటికి ఒక సంవత్సరం అయిన సందర్భంగా వారి అకుంటిత దీక్ష కు మద్దతు గా పత్తికొండ లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి నాలుగు స్థంభాల వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఓకే రాష్ట్రం ?ఒక్కటే రాజధాని అనే నినాదంతో సంవత్సర కాలంగా 36 వేల ఎకరాలు భూములు ఇచ్చిన రైతులు చేస్తున్న దీక్ష శిబిరానికకి ముఖ్యమంత్రి కాదు కద ఒక మంత్రి కూడ వచ్చి వారిని పరామర్శిచలేదని అన్నారు. వారికి వ్యతిరేకంగా మూడు రాజధానులు కావాలని పెయిడ్ ఆర్టిస్ట్ లతో దీక్ష శిబిరం ఏర్పాటు చేయించారు. మాది రైతు ప్రభుత్వం అని చెప్పుతున్న ఈ వైకాపా నేతలు అమరావతి రైతుల పై రాళ్ళ దాడి చేయించారు. చరిత్ర లో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళితుల రైతులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయడంమే కాకుండా వారి చేతులకి సంకెళ్ళు వేసి జైలు కి పంపారని అన్నారు. నా అక్కచెల్లమ్మలు, నా అవ్వతాత లు అని వాళ్ళ కి ముద్దులు మీద ముద్దులు పెట్టి పోలీసుల తో లాఠీ చార్జీలు చేయించడం, అక్రమ అరెస్టు లు చేయించి మాది రాజన్న రాజ్యం రైతు రాజ్యం అని చెప్పుకోవడం ఏంత వరకు సమంజసమని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధాని మద్దతు ఇచ్చి ఇప్పుడు మూడు రాజధానులు అని ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టలని చూస్తు రైతుల తో ఆడపడుచు లతో కన్నీరు పెట్టించిన ఈ వైకాపా ప్రభుత్వం ఏంత కాలం మనుగడ సాగించలేదు అని అన్నారు.




## సెంటాన్స్ కాలేజీ బోధివృక్షము కింద బుద్ధుడి విగ్రహం ఆవిష్కరణ



**విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రజాపాలన :** పారిశ్రామిక ప్రాంతం మల్కాపురంలో మానవాళికి జ్ఞానం నేర్పిన తథాగతుడు గౌతమ్ బుద్ధుడు. బాస్టువిగ్రహం సెంటీన్స్ కాలేజీ బోధివృక్షము క్రింద అనరబుల్ ధమ్మానంద్ బంతేజి వారి ఆధ్వర్యంలో నెలకొల్పడం జరిగినది. ప్రపంచ శాంతికి బౌద్ధమే శరణ్యం.ప్రతి మనిషి సన్మార్గం నడిస్తే ప్రతి వక్కరు విజయాలు సంధించాధించవచ్చు అని బంతేజి అన్నారు. మానవాళికి మార్గదాత సర్వ ప్రాణుల దయామయుడు. స్వయం ప్రతి భుడైన బుద్ధుడు పగలు రాత్రి నిత్యం ప్రకాశిస్తాడు. ఈయొక్క కార్యక్రమం లో అంబేద్కర్ టీవీ ఛానెల్ ఫ్రిలెన్స్ జర్నలిస్ట్. అంబేద్కర్ రాజనీతి ఉద్యమం. పెదమట్ల తాతాజీ. %వీతీజూ% లీడర్ కాకర రమణ. దేపల్లి సుశీల. నాని గారు. నూజియ్ బేగం.గారు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఎన్నికలలో విజయం సాధించిన మజ్లీస్ పార్టీ నాయకులకు అభినందన



**హైదరాబాద్. ప్రజాపాలన :** హైదరాబాద్ ఏఐఎంఐఎం పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు హైదరాబాద్ మజ్లీస్ పార్టీ కేంద్ర కార్యాలయనీకి కీ హాజరైన నరసరావుపేట పట్టణ అధ్యక్షులు మౌలాలి, జిల్లా నాయకులు నాగూర్ చిలకలూరిపేట నియోజకవర్గ ఇంచార్జి చాన్ బాషా హాజరై హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఎలక్షన్‌లో 44 నాలుగు కార్పొరేటర్ లు గెలుపొందినందుకు అభినందనలు తెలిపిన నాయకులు అలానే మజ్లీస్ పార్టీ జాతీయ కార్యదర్శి ఎమ్మెల్యే పాషా ఖాద్రి ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జగరగవచ్చు స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని నియోజకవర్గలనుంచి పార్టీ ఆంధ్రప్రదేశ్ క్యాడర్ సిద్ధం అవ్వాలని సూచించారు అలానే పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట కమిటీ త్వరలో ప్రకటిస్తామనీ పార్టీ నీ మరింత బలోపేతం చేయాలనీ ఆదేశాలు జారీచేశారు అనంతరం నరసరావుపేట పార్టీ ఇంచార్జి మౌలాలి చిలకలూరిపేటచాన్ బాషా నకరికల్లునాగూర్ నీ పూలమాలలతో సత్కరించి పార్టీ ఆంధ్రప్రదేశ్ మరింత బలోపేతం చేస్తాం అని చెప్పిన నాయకులు ఈ కార్యక్రమం లో జానీ సుభాని తదితరనాయకులు పాల్గొన్నారు

# జేఏసీ ఆవిర్భావ వార్షిక దినోత్సవం

**అరకులోయ, డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** గిరిజన భవనంలో జేఏసీ ఆవిర్భావ దినోత్సవం ఆదివాసీ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధి అఖిల భారత ఉద్యోగుల సంఘం జిల్లాఅధ్యక్షుడు జేఏసీ సలహా దారుడు కోడా సింహాద్రి ఏ.ఐ.ఎస్. టి.ఏ. జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు రాజకీయ నాయకులు జెండా ఎగురవేశారు అనంతరం జేఏసీ ఏర్పడినప్పుడు నుండి చేసిన కార్యక్రమాలు విజయాలు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను వివరించారు.
జేఏసీ సంఘం గిరిజనులకు కల్పించిన రాజ్యాంగం హక్కులు చట్టాలు గిరిజనులకు జరుగు అన్యాయలపై తూచ తప్ప కుండా రాజీలేని పోరాటం చేస్తుందని జేఏసీ




నాయకులు తెలిపారు వివిధ పార్టీ నాయకులు 1/70 చట్టం పిసా చట్టం అటవీహక్కుల చట్టం జీఓ నెం.3 పకడ్బందీగా అమలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జేఏసీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు కోడా సింహాద్రి నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు సివేరి. దోన్నుదొర ఐఎన్ టియు అరకు జిల్లా అధ్యక్షుడు నోగెలి అప్పన జోన్ కన్వీనర్ పాంగి నందో జేఏసి నాయకులు ఎల్ బి కామేశ్వరరావు సి హెచ్ మోహన్ జాన్ ఆనంద్ చిట్టి బాబు కొండమ్మ క్రిష్ణకుమారి కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు పాచి పెంట శాంత కుమారి వైసీపీ నాయకుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నోపోరాటాల ఫలితమే రిటైర్ ఉద్యోగులకు పెన్షన్

**నందిగామ, డిసెంబర్17 ప్రజాపాలన :** నూతనంగా ఎ స్టీ ,ఎస్సి, బిసి,మైనారిటీ ఉద్యోగుల సంఘం ఏర్పా టైన ది.ఈ సందర్భంగా రిటైర్ ఉద్యోగులు మాట్లాడుతూ ఎన్నోపోరాటాల ఫలితమే రిటైర్ ఉద్యోగులకు పెన్షన్ లభిస్తుందన్నారు. పిల్లి జయరాజు, పెసరమల్లి.శేఖరరావు , జీవరత్నం,సుదర్శనం,ఇశ్రా యేలు,ఘంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వాక్సిన్ అమలుపై అవగాహన సదస్సు



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక బండ్ల అదెమ్మ మెమోరియాల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో రాబోయే కోవిడ్ వాక్సిన్ గురించి పిఎహ్ సి సిబ్బంది, ఏఎన్ఎంలకు గురువారం అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలో ప్రతి సచివాలయంకు సమీపంలో కనీసం మూడు గదులు ఉండేలా స్కూల్ ని నిర్ణయించి దానిలో వ్యాక్సిన్ కోసం వచ్చిన వారు కూర్చునేందుకు ఒక గదిని, వ్యాక్సిన్ కోసం ఇంకో గదిని, వ్యాక్సిన్ తీసుకున్న వారు కొంత సమయం ఉండేందుకు ఒక గది ఉండేలా చూడాలన్నారు. అంతే గాక ఆరోగ్య కార్యకర్తలు ప్రజలలో అవగాహన కల్పించి వ్యాక్సిన్ తీసుకునేలా వారిని సిద్ధపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎహ్ ఈఓ వెంకటేశ్వర్లు, సిఎహ్ఈఓ గురవమ్మా, పిఎహ్ఎన్ మేరీభూషణ్, సూపర్ వైజర్స్ హిమాంబి, సురేష్ బాబు, మధుసూధన్రావు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఎంపిపి స్కూలులో సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



**వేటపాలెం, ప్రజాపాలన:** రామన్నపేట మండల పరిషత్ స్కూలులో గురువారం సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బండ్లబాబు మాట్లడుతూ విగ్రహాదాతలు కొత్తనగర్ వాసులు ఎస్ఎంసి చైర్మన్ గుత్తిదేవకి నందనరావు వారి ధర్మపత్ని జ్యోతి సుమారు అరవై ఐదు వేల రూపాయలు ఖర్చుతో వీరి పెద్దలు గుత్తి శ్రీనివాసరావు, సుశీల పేరు మీద ఈ విగ్రహ ప్రతిష్ట చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత కుటుంబ సభ్యులు, స్కూలు స్థల దాతలు దేవన మార్కండేయులు, ప్రసాదు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, చిన్న మార్కండేయులు, స్కూలు ప్రధానోపాధ్యాయుడు కర్ణ వరప్రసాద్ గాంధీ, నిర్మల కృష్ణకుమారి, రామలింగేశ్వరరావు విద్యార్థినీ విద్యార్థుల వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారన్నారు.

# కొత్త పద్ధతుల్లో గంజాయి రవాణా

**విశాఖపట్నం డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** విశాఖలో గంజాయి రవాణాకు అక్రమార్కులు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. గంజాయి సరఫరాతో పాటు విని యోగంలోనూ విశాఖ కేంద్రంగా మారుతోంది. గంజాయిని తరలిస్తూ పట్టుబడిన కేసులు వరుసగా నమో దవుతున్నాయి. మాదక ద్రవ్యాల రవాణాను అడ్డుకునేందకు అధికా రులు అన్ని రకాలుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. మాఫియా మాత్రం నిరంతరం తన ప్రణాళికలు మారుస్తూ కొత్త కొత్త మార్గాల ద్వారా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను రవాణా చేస్తున్నారు. ఇప్పటి వరకు మూడు ఎన్డీపీఎస్ కేసులను డిటెక్ట్ చేశామని ఎస్ఈబీ ఏడీసీపీ అజిత చెప్పారు. నేరుగా గంజాయి తెస్తే సమయ్య అవుతుందని భావించిన స్మగ్లర్లు.. గంజాయి నుంచి ఆయిల్ తయారు చేసి తరలిస్తున్నారని అజిత వెల్లడించారు. అలా విశాఖ ఏజెన్సీ నుంచి ఆయిల్ తెస్తూ యువతకు ఎర వేస్తున్నారని చెప్పారు. తాజాగా దువ్వాడలో గ్యాస్ సిలిండర్, ఆటో సీటు కింద గంజాయి పెట్టి తరలించడాని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఏడీసీపీ అజిత తెలిపారు. ఇక ప్రైవేట్ ట్రావెల్స్లో తరలిస్తున్న మరో 7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు.. హైదరాబాద్కు చెందిన యువకులను అరెస్ట్ చేశామన్నారు. గాజువాక జింక్ గేట్ వద్ద 138 బాటిళ్ల నకిలీ లిక్కర్ను కూడా సీజ్ చేశామన ఆమె చెప్పారు.

## మార్గశిర మాసోత్సవాలు

**విశాఖపట్నం డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** విశాఖలో కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిర మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి.. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేం దుకు వస్తున్నారు. కొవిడ్ దృష్ట్యా తగిన ఏర్పాట్లను చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. విశాఖలో కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో మార్గశిర మాసోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అర్థరాత్రి దాటిన తర్వాత తొలి పూజ అనంతరం మార్గశిర మాసం దర్శనాలను మొదలయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో కనక మహాలక్షి అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్నారు. గర్భాలయంలో ప్రవేశాలను పూర్తిగా నిలిపి వేశారు. కొవిడ్ నిబంధనల్ని కచ్చితంగా పాటించేలా ఏర్పాట్లు చేశామని ఆలయ నిర్వహకులు తెలిపారు.

# రైతులకు మద్దతుగా టీడీపీ ధర్నా

**భీమడోలు డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** రాజధానిగా అమరావతిని కొనసాగించాలని కోరుతూ రాజధాని ప్రాంతంలో రైతులు నిర్వహిస్తున్న రాజధాని అమరావతి దీక్షలకు సంవత్సరం పూర్తయిన సందర్భంగా భీమడోలులో టీడీపీపార్టీ ఏలూరుపార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో భాగంగా భీమడోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా నినాదాలు చేస్తూ రాజధానిని కోరుతూ దీక్షలు చేస్తూ మరణించిన రైతుల నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు అనంతరం నిరసనర్యాలీ చేపట్టి రాజధాని రైతులకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే గన్ని మాట్లాడుతూ దేశంలోనే ఒకసమస్య పరిష్కారం కోసం ఇంత పెద్దఎత్తున సంవత్సరకాలం పాటు జరిగిన దీక్షలు జరగడం అమరావతి దీక్షేనని ఇది ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిదర్శనమని విమర్శించి రాజధాని రైతులకు తమమద్దతు ఎప్పుడు ఉంటుందని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కరణం పెద్దిరాజు, మాజీ ఏఎంసి చైర్మన్ పుల్లయ్యనాయుడు, మాజీ ఎంపిపి రామతులసమ్మ, మాజీ సర్పంచ్ శిరీష యుగంధర్, ఆదిరెడ్డి సత్తిబాబు, సనపతి అంబికా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాధు సుబ్రమణ్యశాస్త్రి 131వ జయంతి

**తిరుపతి, డిసెంబరు 17 (ప్రజాపాలన) :** ప్రముఖ పండితుడు, ఎపిగ్రఫిస్టు, శ్రీవారి ఆలయ మొదటి పేష్కార్ సాధు సుబ్రమణ్యశాస్త్రి 131వ జయంతి గురువారం తిరుపతిలో ఘనంగా జరిగింది. సుబ్రమణ్యశాస్త్రి తిరుమలలోని శాసనాలను అనువదించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేశారు. అన్నమయ్య కీర్తనల భాండాగారం నుంచి చాలా రాగి రేకులను వెలికితీసి కీర్తనలను వెలుగులోకి తెచ్చారు. ఈ సందర్భంగా శ్వేత భవనం ఎదురుగా గల సుబ్రమణ్యశాస్త్రి కాంస్య విగ్రహానికి శ్వేత సంచాలకులు డా. రామాంజులరెడ్డి, హెచ్ డిపిపి కో ఆప్షన్ సభ్యుడు పెంచలయ్య, ఏఇఓ జగదీశ్వరి, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రాజెక్టు అధికారి డా. విభీషణ శర్మ పుష్పాంజలి ఘటించారు.



మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండి
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678.
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 18 డిసెంబరు 2020

# దేవుడు సరే, దెయ్యంతోనే సమస్య!

మతతత్వానికి, మతానికి మధ్య కార్య కారణ సంబంధమేమీ ఉండనక్కర లేదు. మతతత్వం లేకుండా మతం సుదీర్ఘకాలాలు మనుగడలో ఉన్నది. ఆధునిక యుగంలో మతతత్వానికి, తీవ్ర జాతీయ వాదానికి మధ్య కుదిరిన లంకె, శాస్త్ర విజ్ఞాన అంశాలతో కంటె, సామాజిక రాజకీయ అంశాలతోనే తగాదా పెట్టుకుంటుంది.

అధినాయకుడు ఆధునికంగా ఉంటే, అనుచరులు అజ్ఞానాలను ప్రదర్శించడంలో అసహజం ఏముంది అనుకోవచ్చు. ఇందులో ఒకరిది జ్ఞానం, మరొకరిది అజ్ఞానం అనేమీ లేదు. అంతా ఒకటే నిర్మితి. ఎవరికి కావల సింది వారు తీసుకుంటారు. సంస్కర ణలు వేగంగా జరుగుతూ ఉంటే, వెంట వెంటనే ప్రభుత్వ సం స్థలు పరాధీనం అవుతుంటే, అధికాదాయ వర్గాలకు అన్నీ సమకూరుతూ ఉంటే ఇక దేశంలో ఏమి జరుగుతున్నా పట్టించుకోని లబ్ధి దారుల తరగతి ఒకటి తయారయింది. సంస్కరణలను, నిర్హేతుక మయిన సామాజిక అజ్ఞానాన్ని ప్రశ్నించ డం వారి దృష్టిలో ఒక న్యూసెన్స్. విస్తృత ప్రజానీకం అనేక సందర్భా లలో సహజ విజ్ఞతను ప్రదర్శిస్తారు కానీ, వారు తట్టుకోలేనంత వేగంగా, తీవ్రంగా సమ్మతి తయారీ జరుగు తున్నది.

ఇస్రోఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు అందరూ తిరుమలకు వెళ్లి దర్శనం చేసుకున్నారు. అంతకుముందు, శ్రీహరికోటకు సమీపదేవత చెంగాలమ్మకు కూడా పూజలు చేసుకున్నారు. గురువా రం మధ్యాహ్నం ఒక సమాచార ఉపగ్ర హాన్ని వాహక నౌక ద్వారా ప్రయోగిం చనున్నారు. ఇప్పుడే కాదు, ఎప్పుడూ కూడా శాస్త్రవేత్తలు తమ ప్రయోగం సఫలం కావాలని కోరుతూ పూజలు చేస్తా రు. వ్యక్తిగతంగా ఆయా శాస్త్రజ్ఞులకు ఎంత మేరకు నమ్మకాలు ఉంటాయో తెలియదు కానీ, ఈ పూజలనేవి దాదాపు అధికారికమయిన ఆనవాయితీ కూడా. శుద్ధ శాస్త్ర విజ్ఞానాన్నే నమ్ముకుని పరిశో ధనలు చేసి, అంతరిక్షాన్నే అందుకునే వారు, స్థానిక దేవతలను, జాతీయ దేవతలను పూజించడమేమిటా అని ప్రశ్న రావడం సహజమే. సామాజిక మాధ్యమాలలో ఔత్సాహికులు వీరావేశం తో నిలదీస్తున్నారు కూడా. సైన్సుకు, దేవుడికి నిజంగా వైరుధ్యం ఉన్నదా, కనీసం సాధారణ మనిషి అవగాహనలో అవి పొంతన లేని అంశాలా? మన దేశంలోనే కాదు, అమెరికన్ అంత రిక్ష సంస్థ నాసాలో కూడా పూజలు జరు గుతాయి. కాకపోతే, నాసా యంత్రాంగం అధికారికంగా పూజలు చేయదు. మనుషులను అంతరిక్షం లోకి పంపే ప్రయోగాలు జరుగుతున్నప్పుడు, సాహస యాత్రికులు తమ విశ్వాసాలను కూడా మోసుకుపోతారు. మొదటిసారిగా చంద్రుడి చుట్టూ పరిభ్రమించిన అపోలో-8 లోని యాత్రికులు, ఆ సమయంలో బైబిల్‌లోని ఆదికాండాన్ని పఠించారు. ప్రత్యక్ష ప్రసారం ద్వారా దాన్ని అమెరికన్లందరూ చూశారు. ప్రభుత్వ ఖర్చుతో మతప్రచారమేమిటని నాసా మీద కేసు కూడా నడిచింది. 1969లో జరిగిన అపోలో 11చంద్ర యానంలో, నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ మొదట చంద్రుడిపై కాలుపెట్టగా, రెండో యాత్రికుడు బజ్ ఆల్డ్రిన్ ప్రొటెస్టంట్ మతకర్మలు కొన్ని చేశాక కానీ కిందికి అడుగు పెట్టలేదు. ఆ మరుసటి సంవత్సరమే, అపోలో 13 మార్గ మధ్యంలో సాంకేతిక ఇబ్బందులు ఎదుర్కొనే సరికి, అప్పటి అధ్యక్షుడు నిక్సన్ నాయకత్వంలో పెద్ద ఎత్తున మత ప్రార్థనలు నిర్వహించారు. సోవియట్ హయాంలో ఏమో కానీ, ఇప్పుడు మాత్రం రష్యాలో ఉపగ్రహాలు, రాకెట్లు, వ్యోమనౌకలు– ఏ ప్రయోగాలు జరిగినా క్రైస్తవ పద్ధతిలో శుద్ధులు, ధూమాలు తప్పని సరి. జపాన్‌లో అయితే, మన దేశంలో యంత్రాలకు బొట్లు పెట్టి పూజలు చేసినట్టు, ఉపగ్రహాలకు కూడా చేస్తారు.

ఇవన్నీ తెలుసుకుంటే, మన దేశంలోని భక్తులకు ఆత్మవిశ్వాసం పెరిగే మాట నిజమే. ప్రాణాలకే ముప్పు కలిగే అవకాశం, జయాపజయాల మీద ఉత్కంఠ ఉన్నప్పుడు, దైవ విశ్వాసం ధైర్యాన్నిచ్చే మాట నిజమే. నిజానికి ఇక్కడ దేవుడు, మానవ ప్రయత్నం లేకుండా ఆధారపడుతున్న భావన కాదు. ఫలితం మనుషుల చేతిలో లేకుండా పోయే అవకాశమున్నప్పుడు, ఆ సందిగ్ధతను పరిష్కరించే సాధనం. హేతువాదులు చాలా ఆవేశపడవచ్చు, ఆవేదన చెందవచ్చును కానీ, చెంగాలమ్మకో, వెంకన్నకో మొక్కినంత మాత్రాన పెద్ద ప్రమాదం ఏమీ లేదు. అది వైరుధ్యమే అయినా, అది మనుషుల్లో ఘర్షణను ఉపశమింపజేసేదే కానీ, ఉద్దీపింపజేసేది కాదు. శాస్త్రవేత్తలు తమ వ్యక్తిగత విశ్వాసాలను, వృత్తి విజ్ఞానాన్ని వేరువేరుగా పెట్టగలిగితే మంచిదే. వారి బాహాటపు ప్రదర్శన వల్ల రాజ్యాంగం వక్కాణించిన వైజ్ఞానిక స్ఫూర్తి తప్పనిసరిగా ప్రభావితమవుతుంది. కానీ, దేశం ఇప్పుడున్న స్థితిలో అంతకు మించి కలవరపడవలసిన అంశాలున్నాయి.

మతతత్వానికి, మతానికి మధ్య కార్యకారణ సంబంధమేమీ ఉండనక్కరలేదు. మతతత్వం లేకుండా మతం సుదీర్ఘకాలాలు మనుగడలో ఉన్నది. ఆధునిక యుగంలో మతతత్వానికి, తీవ్ర జాతీయవాదానికి మధ్య కుదిరిన లంకె, శాస్త్ర విజ్ఞాన అంశాలతో కంటె, సామాజిక రాజకీయ అంశాలతోనే తగాదా పెట్టుకుంటుంది. శాస్త్ర విజ్ఞానం, సాంకేతికత, వీటివల్ల ఉత్పన్నమయ్యే సంపదలు, అభివృద్ధీ – అన్నీ కావాలి, కానీ, ఆ క్రమానికి సమాంతరంగానూ, అనుబంధంగానూ ఉత్పన్నమయ్యే సామాజిక, రాజకీయ విలువలు అక్కరలేదు. ఇది ప్రమాదకరమైన వైరుధ్యం. దాన్ని గుర్తించకుండా మతతత్వం అనేది ఏదో మూఢత్వానికి, అజ్ఞానానికి సంబంధించిందని అనుకోవడం అమాయకత్వం.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తనను తాను వ్యక్తం చేసుకునే తీరు చూద్దాం. ఆయన వస్త్రధారణ ఆధునికమైనదీ కాదు, సాంప్రదాయికమైనదీ కాదు. నూతన ఆర్థిక విధానాలు, సంస్కరణల వల్ల లబ్ధి పొందే శ్రేణి అయినా, ఇంకా పల్లె దాటని గ్రామీణులయినా ఆమోదించే ఆహార్యం. ఆయన వైవాహిక స్థితి వివాదాస్పదం, దాన్ని ప్రజలు ఒక అంశంగా పట్టించుకోలేదు. ఆయన తల్లిని గౌరవంగా చూస్తారు. దాన్ని జనం స్వీకరించారు. ఉత్తరాదిలో ఎన్నికల సభల్లో మాట్లాడేటప్పుడు నిగ్రహాన్ని వదిలేస్తారు. అది స్థానిక వినియోగానికే. విస్తృత వినియోగానికి మన్ కీ బాత్‌లో గంభీరమైన విషయాలు మాట్లాడతారు. హిమాలయాల్లో తపస్సు చేసుకుంటారు. బడాయి అని కొందరు అనుకోవచ్చు కానీ, అది కూడా ఏదో సంకేతం ఇచ్చే ఉంటుంది. మరో వైపు ఆయన అంతరిక్ష ప్రయోగకేంద్రాలను సందర్శించి, దేశ వైజ్ఞానిక ప్రగతితో తాదాత్మ్యం చెందుతారు. అత్యాధునిక జీవసాంకేతిక ప్రయోగశాలలను సందర్శించి, శాస్త్రజ్ఞులతో చర్చలు జరుపుతారు. ఈయనకు ఇంత విషయం తెలుసునా అని శాస్త్రజ్ఞులే మీడియా ముందు ఆశ్చర్యపోతారు. పాతచట్టాలతో కొత్త శతాబ్దంలోకి ఎట్లా ప్రయాణిస్తామని ధర్మావేశంతో ప్రశ్నిస్తారు. మతతత్వవాది అని ప్రత్యర్థులు విమర్శించే ఒక నాయకుడు తనను తాను ఆధునికుడిగా ప్రదర్శించుకుంటున్నప్పుడు, ప్రజలు అబ్బురపడుతూ ఆమోదిస్తున్నారు. సమాజంలోని వివిధ జనశ్రేణుల మధ్య (తాము సృష్టిస్తున్న వాటితో సహా) సమస్యలను అధిగమించి, సహజీవన సామరస్యాలను సాధించడం గురించి, సామాజికంగా, ఆర్థికంగా బాధితులుగా, అట్టడుగున ఉన్నవారి శ్రేయస్సు కోసం ప్రగతిశీలంగా తీసుకోవలసిన చర్యల గురించి ఈ ప్రధాని భావాలేమిటి అన్న సందేహం ఎవరికీ రావడం లేదు.

కొవిడ్ టీకా గురించి ఇంత పరిజ్ఞానం, పట్టింపు ఉన్న ప్రధాని ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీ, ఆయన సహచరులు ఎంత ఆధునికంగా ఉండాలి? హేతుబద్ధతతో వ్యవహరించాలి? శూద్రులు అజ్ఞానులు అని ఒక నాయకురాలు వ్యాఖ్యానిస్తారు. సంస్కృతం మాట్లాడితే మధుమేహం రాదు అని మరో నాయకుడు అంటాడు. గోమూత్రంతో కరోనా నివారణ సంగతి తెలిసిందే. ఇవేవీ దైవ విశ్వాసానికి సంబంధించినవి కావు. దేవుడి మీద నమ్మకం ప్రకటించేవారు, అనేక జీవనాంశాల విషయంలో హేతుబద్ధంగానే వ్యవహరిస్తారు. కానీ, సామాజిక ఉద్వేగాల మీద స్వారీచేసేవారు, దైనందిన జీవితానికి సంబంధించిన ప్రమాదకరమైన అభిప్రాయాలను కలిగి ఉంటారు, వ్యాపింపజేస్తారు. దురదృష్టకరమేమిటంటే, ఒక వైపు శాస్త్రవిజ్ఞాన, సాంకేతిక అభివృద్ధిని చూస్తూ, వాటి ఫలాలను కూడా అనుభవిస్తూ, ఆ అభివృద్ధి స్ఫూర్తికి భిన్నమయిన విశ్వాసాలను ప్రేరేపిస్తున్నారు. ఈ వైరుధ్యాన్ని జనం గుర్తించకుండా, ఆవేశాల ఉద్రేకాల హోరును వెదజల్లుతున్నారు. చరిత్ర, సామాజిక శాస్త్రం ఇతర మానవీయశాస్త్రాలు ఇప్పటికే చేసిన నిర్ధారణలను కూడా తిరస్కరిస్తున్నారు. ఆర్యులు మధ్య ఆసియా నుంచి రావడం తప్పు, భూగర్భ శిథిలాల కాలనిర్ణయాల ప్రమాణాలు తప్పు, వివిధ భాషా కుటుంబాలు తప్పు, పురాతత్వ-జన్య పరిశోధనలు తప్పు.. భౌతిక అభివృద్ధిని తక్షణం ప్రభావితం చేయని శాస్త్రాలను నిరాకరించడం సులభం, ఆ నిరాకరణ సామాజిక విభజనలను తీవ్రం చేసేవి కావడం విశేషం.

అధినాయకుడు ఆధునికంగా ఉంటే, అనుచరులు అజ్ఞానాలను ప్రదర్శించడంలో అసహజం ఏముంది అనుకోవచ్చు. ఇందులో ఒకరిది జ్ఞానం, మరొకరిది అజ్ఞానం అనేమీ లేదు. అంతా ఒకటే నిర్మితి. ఎవరికి కావలసింది వారు తీసుకుంటారు. సంస్కరణలు వేగంగా జరుగుతూ ఉంటే, వెంటవెంటనే ప్రభుత్వ సంస్థలు పరాధీనం అవుతుంటే, అధికాదాయ వర్గాలకు అన్నీ సమకూరుతూ ఉంటే ఇక దేశంలో ఏమి జరుగుతున్నా పట్టించుకోని లబ్ధిదారుల తరగతి ఒకటి తయారయింది. సంస్కరణలను, నిర్హేతుకమయిన సామాజిక అజ్ఞానాన్ని ప్రశ్నించడం వారి దృష్టిలో ఒక న్యూసెన్స్. విస్తృత ప్రజానీకం అనేక సందర్భాలలో సహజ విజ్ఞతను ప్రదర్శిస్తారు కానీ, వారు తట్టుకోలేనంత వేగంగా, తీవ్రంగా సమ్మతి తయారీ జరుగుతున్నది. ఆధునికత తిరోగామిత్వం వైరుధ్యాన్ని, లేదా ద్వంద్వాన్ని గుర్తిస్తే తప్ప, హేతుబద్ధ అవగాహన వేదిక మీదకు రాదు.

వైరుధ్యాలను నిర్వహించడం గురించి ఒకనాటి ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ మాట్లాడేవారు. పరిష్కరించడం సాధ్యపడనప్పుడు నిర్వహించడమేగా చేయవలసింది– అని ఆయన భావం కావచ్చును. మతతత్వానికి నిర్వహణాత్మక విరుగుడుగా ఆయన ముందుకు తెచ్చిన వ్యూహం కూడా కాలక్రమంలో విఫలమైందనే చెప్పాలి. వాస్తవ వైరుధ్యాలను కప్పిపుచ్చడం, అబద్ధపు వైరుధ్యాలను ఎగదోయడం ఒక విధానంగా అమలు జరుగుతున్నప్పుడు, ప్రజలు ఈ కల్లోల కాలాన్ని ఎట్లా 'నిర్వహించాలి'?

# ఏలూరు ఏం చెబుతుంది ..?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరులోని ప్రజలు వందల సంఖ్యలో హాస్పెటల్ లో చేరడానికి గల కారణాలు ఏంటి..? మానవ తప్పిదాలా .. లేక మరేదైనా కారణాల ..? చిన్నా,పెద్ద,ముసలి,ముతకా వయసుతో సంబంధం లేకుండా ఎం జరుగుతుందో అర్థం కాకుండా వందల సంఖ్యలో హాస్పెటల్ లో ఎందుకు చేరుతున్నారు..? ఎయిమ్స్, డబ్లూహెచ్‌వో, సీసీఎంబీ ప్రయోగాల్లో తేలింది ఏమిటి ..? ప్రభుత్వం ఈ ఘటన పట్ల ఎలా స్పందిస్తుంది.

ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో అంతుపట్టని వ్యాధికి గల కారణాలు క్రమంగా బయటికి వస్తున్నాయి. వింతవ్యాధికి గల కారణాలను తేల్చేందుకు పంపుతున్న శాంపిల్స్‌ను పరీక్షిస్తున్న డాక్టర్లు విస్తుపోతున్నారు. అసలు ఇలాంటి పరిస్థితుల్లో జనం అక్కడ ఎలా బతుకుతున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా అంతా ఊహించినట్లుగానే నీటి కాలుష్యమే ఈ వింతవ్యాధికి కారణమని నిర్ధారణ అవుతుండగా... ఇందులో క్రిమిసంహారకాల శాతం కొన్ని వేల రెట్లు అధికంగా ఉన్నట్లు తేలడం విభ్రాంతికి గురిచేస్తోంది. వ్యవసాయం పేరుతో స్థానికంగా విచ్చలవిడిగా సాగుతున్న పురుగుమందుల వాడకమే దీని వెనుక ఉన్నట్లు స్పష్టమవుతోంది.

ఏలూరులో తాజాగా బయటపడిన వింతవ్యాధికి గల కారణాలను వెలికితీసేందుకు ఎయిమ్స్, డబ్లూహెచ్‌వో, సీసీఎంబీ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ముందుగా రోగుల శరీరాల నుంచి సేకరించిన శాంపిల్స్ పరీక్షించినప్పుడు వాటిలో సీసం, నికెల్ ఉన్నట్లు గుర్తించిన డాక్టర్లు, ఇప్పుడు నీటి నమూనాలను పరీక్షిస్తే మరిన్ని విభ్రాంతికర వాస్తవాలు బయటికొచ్చాయి.నీరు ఎన్నడూ లేనంత దారుణంగా కలుషితమైందని, వైరస్ ఆనవాళ్లు లేకపోయినా పురుగుమందుల అవశేషాలు మాత్రం వేల రెట్లు అధికంగా ఉన్నాయని నిర్ధారణ అవుతోంది. దీంతో వీటిని మరింత లోతుగా పరీక్షించేందుకు డాక్టర్లు సిద్ధమవుతున్నారు.

సడన్ ఇల్లన్స్ కి కారణం టమాటా,వంకాయనే అని తెలియజేసిన ఎన్ఐఎన్ వంటకాలలో ఎక్కువగా ఉపయోగించే టమాటాలు వాటిలో పేరుకుపోయిన రసాయనాలు, వాటితో పాటుగా వంకాయలు కూడా అత్యధిక రసాయనాలు ఉపయోగించి పండించడం కారణంగా వీటిని ప్రజలు ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకుంటుండం కారణంగా సడన్ ఇల్లెన్స్ గురికావడం జరిగింది అని నేషనల్ ఇన్స్టిట్యూషన్ అఫ్ న్యూట్రిషన్ తమ ప్రయోగాలలో నిర్ధారణ అయినట్టుగా తెలియజేసింది.

ఏలూరుకు కృష్ణా, గోదావరి నదుల నుంచి నీళ్లు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాలకు కృష్ణా కాలువ నీరు, మరికొన్ని ప్రాంతాలకు గోదావరి నీళ్లను తాగునీరుగా మార్చి అందిస్తున్నారు. ఈ రెండు నదుల నీళ్ల నుంచి సేకరించిన శాంపిల్స్‌లోనూ క్రిమిసంహారకాలు వేల రెట్లు అధికంగా ఉన్నట్లు తేలింది. వీటిలో కలుపుమొక్కల నివారణకు వాడే మందులతో పాటు దోమలు, ఈగలు, బొద్దింకల నివారణకు వాడేవి, పంటల్లో చీడపీడల నివారణకు వాడే అలాక్లోర్, ఓపీ-డీడీటీ, పీపీ-డీడీఈ వంటి ప్రమాదకర రసాయనాలు ఈ నీళ్లలో ఉన్నట్లు తేలింది.

కృష్ణా, గోదావరి కాలువల్లో అలాక్లార్ లీటర్‌కు సగటున 10 మిల్లీ గ్రాములకు పైగా ఉండగా.. పెన్షన్ లైన్ నీళ్లలో అలాక్లోర్ 14 మి.గ్రాములు, ఓపీ-డీడీటీ 15 మిల్లీగ్రాములు, జేపీ కాలనీలో పీపీ-డీడీఈ 14 మిల్లీగ్రాములు, ఓపీ-డీడీటీ 15 మిల్లీ గ్రాములు, గాంధీ కాలనీలో ఓపీ-డీడీడీ 14 మిల్లీగ్రాములు, పీపీ-డీడీడీ 15 మిల్లీగ్రాములు, రామచంద్రరావుపేటలో అలాక్లోర్ 10 మిల్లీగ్రాములు, ఓపీ-డీడీఈ 13.37 మిల్లీగ్రాములున్నట్లు తేలింది.

ఏలూరు కృష్ణా కాలువ నుంచి సేకరించిన నీటి నమూనాల్లో తాగునీటిలో ఈ రసాయనం అసలు ఉండకూడదు. ఒకవేళ ఉన్నా కేవలం 0.001 మిల్లీ గ్రాములకు మించకూడదు. కానీ తాజా శాంపిల్స్ పరీక్షల్లో ఇది 17.64 మిల్లీ గ్రాములున్నట్లు తేలడం డాక్టర్లను సైతం కలవరపెడుతోంది.ఏలూరులో దాదాపు ఆరు ప్రాంతాల్లో నీటి నమూనాలను సేకరించి పరీక్షించగా.. అన్ని చోట్లా దాదాపు ఒకే ఫలితాలు రావడంతో జనాల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొన్నేళ్లుగా నగరానికి సరఫరా అవుతున్న కృష్ణా, గోదావరి జలాలు విషతుల్యం కావడం వల్లే రోగుల శరీరాల్లో సీసం, నికెల్ చేరినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వాల నిర్లక్ష్యం, రైతులు రసాయనాలను ఎంత ఎక్కువ మోతాదులో వాడారో స్పష్టంగా అర్థమవుతుంది.దీనికి తోడు శీతాకాలం కావడంతో గాలిలో ఉద్గారాల శాతం అధికంగా ఉండతంతో ప్రాణవాయువు కష్టంగా మారి శ్వాసలో ఇబ్బందులు ఏర్పడి,మూర్ఛపోవడం వంటి సమస్యలతో బాధితులు హాస్పెటల్ లో చేరుతున్నారు.. ఏలూరు నుంచి పలు ల్యాబ్‌లకు వెళ్తున్న శాంపిల్స్ పరీక్షిస్తున్న డాక్టర్లు నిర్ఘాంతపోతున్నారు. ఏలూరులో ఎన్నేళ్లుగా ఇలాంటి నీటిని జనం వాడుతున్నారని ప్రశ్నిస్తున్నారు..? ఇంతటి హానికర రసాయనాలు నీటిలో ఉండేందుకే వీల్లేదని, అలాంటిది వేల రెట్లు ఎక్కువగా ఉండటం, దాన్ని కొన్నేళ్లుగా అలాగే వాడేస్తుండటంతో జనం శరీరాల్లో భారీగా సీసం, నికెల్ అవశేషాలు ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం రోగులుగా మారిన వారితో పాటు ఇతరులను కూడా పరీక్షించాల్సిన అవసరం ఉందని వారు చెబుతున్నారు. మరి ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి ప్రజల ఆరోగ్యానికి భరోసా కలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ అధికారులకు అవసరమైన ప్రతి చోటా ల్యాబ్స్ ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి,తగు జాగ్రతలు తీసుకోవాలి అని ఆదేశించడం ఒక మంచి పరిణామం, ఈ సమయంలో తప్పు ఎవరిదీ,ఈ పరిస్థికి కారకులు ఎవరు అని మీనమేషాలు లెక్కించకుండా ప్రజల విలువైన ప్రాణాలు కాపాడటం లో ప్రతి ఒక్కరు ముందడుగు వేస్తూ భవిష్యత్ లో యిలాంటి ఘటనలు పునరావృతం కాకుండా . . ప్రభుత్వం,ప్రతిపక్షాలు,స్వచ్చంద సంస్థలు రైతులలో అవగాహన కలిపిస్తూ సేంద్రియ ఎరువులను వాడే విదంగా ప్రోశ్చయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నరకుడు బిందెల మల్లిఖార్జున్.
సీనియర్ జర్నలిస్
ఫోన్ నెంబర్ : 9440992978

# తెలుగునేలపై కొత్త చరిత్ర



మహాత్మా గాంధీ మార్గంలోనే అమరావతి ఉద్యమం కొనసాగడం ప్రజాస్వామ్య విలువలకే ఆదర్శం. రాజధానిపై ప్రభుత్వం ప్రయోగించిన ప్రధానాస్త్రం 'అమరావతి కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వారిదే' అని. బడుగు బలహీన కులాలకు చెందిన జెఏసీలు ఆ అసత్యాయుధాన్ని తుత్తునియలు చేశాయి.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 2019 డిసెంబర్ 17న అసెంబ్లీ సాక్షిగా మూడు రాజధానుల ప్రక్రియకు తెర తీశారు. ఆయన ప్రకటనతో రాష్ట్ర ప్రజలతోపాటు పాలకపక్ష ఎమ్మెల్యేలు సైతం నివ్వెరపోయారు. భూములు ఇచ్చిన రైతులు కుంగిపోయారు. అప్పటినుంచి రాజధాని గ్రామాలలో పండుగలు లేవు, పబ్బాలు లేవు, బంధువులు ఇళ్ళకు వచ్చేది లేదు, బంధువుల ఇళ్ళకు వెళ్ళేది లేదు. పోలీసుల పదఘట్టనలు, హాహాకారాలు. కేసులు, అరెస్ట్‌ల పరంపరే సాగుతుంది. దీక్షా శిబిరాలే రైతుల ఆవాసాలు, 'జై అమరావతి' నినాదాలే వారి అన్న పానీయాలు. అవమానాలను భరించారు. లాఠీ దెబ్బలను, పోలీసు కేసులను చవిచూశారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో మూడున్నరేళ్లు రాజధానిగా వర్ధిల్లిన అమరావతిని ఎందుకు మూడు ముక్కలుగా చేయాలనుకుంటున్నారో, భూములు ఇచ్చిన రైతులకు తెలియదు. రాజధాని కోసం మాత్రమే ఇచ్చిన తమ భూములను ఏం చేయదలచారో అర్థం కాని పరిస్థితి. రెండేళ్ళుగా నిర్మాణాలన్నీ ఆగిపోయాయి. విశాలమైన రహదారులతో, భవన సముదాయాలతో, నిత్యం వచ్చేపోయే మంత్రులు, ఎమ్మెల్యేలు, వీఐపీలు, అధికారులతో కళకళలాడిన రాజధానిని ఎందుకు కళావిహీనం చేస్తున్నారో తెలియదు. ఒకరిపై కక్షను మరొకరిపై తీర్చుకున్నట్లు అమరావతి రైతులపై ఎందుకు పగపట్టారో తెలియదు. వరదలొస్తాయంటారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగింది అంటారు. ఆఖరికి ఏడాదికి మూడు పంటలు పండించుకుని పిల్లాపాపలతో హాయిగా బతికే గ్రామీణ రైతులను మోసకారులుగా, దగాకోరులుగా, లాభార్జనపరులుగా, పెయిడ్ ఆర్టిస్టులుగా చిత్రీకరించారు. అయినా ధర్మం కోసం వారు నడుం కట్టారు. దేని కోసం భూములు ఇచ్చారో, అదే రాజధాని కోసం ఏడాది కాలంగా దీక్షలు చేస్తున్నారు. దీక్షాశిబిరాలు 29 గ్రామాలలోను రెట్టింపు స్ఫూర్తితో కొనసాగటం చెప్పుకోదగ్గ గొప్ప విషయం. అమరావతిలోని దీక్షా శిబిరాలకు వెళుతుంటే రహదారి పొడవునా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఫ్లెక్సీలు చిరునవ్వులు చిందిస్తూ కనిపిస్తాయి. ఆ ప్రాంత ఎమ్మెల్యేల బొమ్మలు పెద్దఎత్తున దర్శనమిస్తుంటాయి. దీక్షా శిబిరంలోని ఏ ఒక్క ఉద్యమకారుడు వాటిని అవమానపర్చే చర్యలు కానీ, అగౌరవపరిచే చర్యలు కానీ చెయ్యలేదు. శిబిరాలలో ఉన్న మహిళలను, ఉద్యమిస్తున్న రైతు ఉద్యమకారులను నోటికి వచ్చినట్లు తిడుతున్నా, రాళ్ళేస్తున్నా తగ్గితగ్గి సమాధానం చెబుతున్నారే కానీ ఎవరూ కొందరు మంత్రుల్లా అనుచితంగా మాట్లాడటం లేదు. మహాత్మాగాంధీ మార్గంలోనే అమరావతి ఉద్యమం కొనసాగటం ప్రజాస్వామ్య విలువలకే ఆదర్శంగా చెప్పొచ్చు.

రాజధాని అమరావతిపై ప్రభుత్వం ప్రయోగించిన ప్రధానాస్త్రం అమరావతి కేవలం 'ఒక సామాజికవర్గానికి చెందిన వారిదే' అని. కొంత ఆలస్యం జరిగినా బడుగు బలహీన కులాలకు చెందిన జెఏసీలు ఆ అసత్యాయుధాన్ని తుత్తునియలు చేశాయి. రాజధానిలో భూములు ఇచ్చిన బడుగు, బలహీన కులాలకు చెందిన వారి గణాంకాలను, భూములపై ఆధారపడి జీవించే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాల వారి లెక్కలను బయట ప్రపంచానికి తెలియజేశాయి. హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. 34,323 ఎకరాలు ఇచ్చిన 29,881 మంది రైతుల్లో రెండు ఎకరాల లోపు సన్న, చిన్నకారు రైతులు పాతికవేల మందికి పైగా ఉన్న నిజాన్ని తేల్చిచెప్పారు. భూములిచ్చిన వారిలోను కులాలవారీగా కమ్మవారు 18శాతం, రెడ్లు 23శాతం, ఎస్సీ ఎస్టీలు 32శాతంగా నిర్ధారించారు. దీంతో రాజధానిని తరలించటం వల్ల నష్టపోయేది, రాజధానిగా అమరావతినే కొనసాగించటం వల్ల బాగుపడేది ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలే అని తేల్చిచెప్పారు. తత్ఫలితంగానే కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పెద్దలు అమరావతిని 'కమ్మ'రావతి అనడానికి వెనుకడుగు వేస్తున్నారనే చెప్పాలి. రాజధాని అమరావతి ఉద్యమం తెలుగునేలపై కొత్తచరిత్రగానే చెప్పుకోవాలి. ఇటీవల కనకదుర్గమ్మకు బోనాలు పెట్టేందుకు వెళ్ళిన ఉద్దండరాయునిపాలెం ఉద్యమ మహిళ మాటలను ఉద్యమానికి ప్రేరణగా వర్ణించవచ్చు. 'అమ్మ పాదాల చెంత ఉన్న రాజధానిని తరలించాలని చూసే వారి కుళ్ళును, కుతంత్రాలను అమ్మ పసిగడుతూనే ఉంది, అమ్మే తన పాదాల చెంత ఉన్న రాజధానిని కాపాడుకుంటుందని' మహిళా ఉద్యమకారిణి చెప్పటం అమరావతి ఉద్యమానికి జయధ్వానం వంటిది.

# నిమ్మగడ్డను కాపాడుతున్న రాజ్యాంగం



**విజయవాడ, డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారు చాలా జాగ్రత్తగా ఉండాలి. గట్టిగా చెప్పాలంటే సెంటీమీటర్ కూడా అటూ అసలు కదలకూడదు. మనకు కొందరు గవర్నర్లు తప్ప చాలా మంది అసలు రాజ్ భవన్ గడప కూడా దాటరు. వారు మీడియా మీటింగులు కూడా చాలా అరుదు. వారు మీడియాకు విడుదల చేసే ప్రెస్ నోట్లు రాజ్ భవన్ నుంచి వస్తాయంతే. ఇక వారు తీసుకునే నిర్ణయాల మీద చర్చ తప్ప వారు నోరు విప్పి మాట్లాడిన సందర్భాలు పెద్దగా ఉండవు. మరి అలాంటి రాజ్యాంగబద్ధమైన పదవిలో కూర్చున్న నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఈ ఏడాది మార్చిలో అర్ధాంతరంగా కరోనా పేరిట ఎన్నికలను వాయిదా వేశారు. ఇక ఆ తరువాత నిమ్మగడ్డ రమేష్ కుమార్ మీద ప్రభుత్వం గట్టిగానే కన్నెర్ర చేసింది. జగన్ లాంటి వారు కులం పేరు తెచ్చి విమర్శలు చేశారు. అప్పట్లో నిమ్మగడ్డ వైపు సానుభూతి వచ్చింది. అయితే నిమ్మగడ్డ ఆ తరువాత వేసిన అడుగులే ఆయన పట్ల జనాల్లో నమ్మకాన్ని తగ్గించాయని చెప్పాలేమో. నిమ్మగడ్డ కేంద్ర హోం శాఖకు రాసినట్లుగా చెప్పబడుతున్న ఒక లేఖ ఒక సెక్షన్ ఆఫ్ మీడియాకే లీక్ కావడం, అది కూడా టీడీపీ అనుకూల మీడియా కావడంతో ఆయన పొలిటికల్ సూప్ లో పడిపోయారు. ఆ తరువాత మళ్లీ ఏపీ సర్కార్ వైపు కథ నడించింది. నిమ్మగడ్డ రమేష్ కుమార్కుర్చీ కిందకు నీళ్ళు తెస్తూ చట్టంలో సవరణలు తేవడంతో మళ్ళీ నిమ్మగడ్డ వైపు సింపతీ కనిపించింది. మొత్తానికి రాజ్యాంగం ప్రకారం అది తప్పుడు చర్య కావడంతో ఆయన పదవి తిరిగి దక్కింది. ఇక నిమ్మగడ్డ రమేష్ కుమార్ రెండు నెలలుగా మళ్ళీ సందడి చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు అంటూ మీడియాకు ప్రెస్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల పక్షం మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు సరే ఇదంతా ఇలా ఉంటే ప్రభుత్వం మాత్రం ఇప్పట్లో ఎన్నికలు పెట్టేది లేదు అంటోంది. దానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని నుంచి మంత్రుల నుంచి కూడా నిమ్మగడ్డకు సమాధానం వచ్చేసింది. మరి ఆ సంగతి తెలిసిన తరువాత కూడా నిమ్మగడ్డ రమేష్ కుమార్ దూకుడు చేస్తున్నారు అంటే ఆయన కూడా తాడో పేడో తేల్చుకోవడానికి రెడీ అవుతున్నారనే లెక్క. ఇక్కడే నిమ్మగడ్డను, ఎన్నికల కమిషనర్ పదవిని జనాలు వేరుగా చూస్తున్నారు. ఆయనకు రాజ్యాంగం ప్రకారం అందుతున్న భరోసా ఎస్ఈసీ పదవి ద్వారా మాత్రమే. నిమ్మగడ్డ ఆ తేడాను చెరిపేసి ముందుకు రావడం వల్లనే ఏపీలో రచ్చ సాగుతోంది. నిమ్మగడ్డ రమేష్ కుమార్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలకు రెడీ అవుతున్నారు. దాని మీద రాష్ట్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ విజయబాబు లాంటి వారు మండిపడుతున్నారు. ఇపుడు ఎందుకు అర్జంటుగా ఎన్నికలు పెట్టాలనుకుంటున్నారు అని నిమ్మగడ్డను నిలదీస్తున్నారు. కరోనా వస్తే ఎవరు బాధ్యులు అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇక తెలంగాణాలో జరిగిన గ్రేటర్ ఎన్నికల్లో రెండు వంతుల మంది ఓట్లు వేయకపోవడానికి కరోనా భయం కారణమని కూడా ఆయన అంటున్నారు. అలాగే ఏపీలో ఎన్నికలకు జనం రాకపోతే దాన్ని ఎలా ఎన్నిక అంటారు అని కూడా ప్రశ్నిస్తున్నారు. అయితే హై కోర్టు మాత్రం ఈసీ స్వేచ్ఛను, హక్కులను కాపాడేలా తీర్పు ఇచ్చింది. దాని అర్ధం ఎన్నికలు పెట్టుకునే అధికారం ఒక ప్రధాన అధికారిగా నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు ఉంది. కానీ సమయం సందర్భం చూసుకోవాల్సింది ఆయనే. ఆయన సీనియర్ ఐఏఎస్ అధికారిగా రిటైర్ అయ్యారు. ఆయన కెరీర్ లో ఏ వివాదం లేదు . కానీ ఈ పది నెలల్లోనే ఆయన తన చర్యలతో ఇమేజ్‌ని డ్యామేజ్ చేసుకుంటున్నారు అన్న విమర్శలు అయితే ఉన్నాయి. మరి నిమ్మగడ్డ రమేష్ కుమార్ పదవీవిరమణ తరువాత రాజకీయాల్లోకి రావాలనుకుంటే ఈ రచ్చ ఇలా కొసవరకూ చేయాల్సిందే. అలా కాదు అనుకుంటే మాత్రం ఆయన పెద్దమనిషితనానికి ఇలాంటివి బాగుండవేమో.

# తమ్మినేనికి మంత్రి యోగం



**శ్రీకాకుళం, డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం.. సీఎం మనసు దోచుకున్నారా ? జగన్ కనుసన్నల్లో వ్యవహారాలు నడిపిస్తూ తనదైన శైలిలో సీఎంను ఆకట్టుకునేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారా ? ఇది ఫుల్లుగా ఆయనకు ప్లస్ అయిందా ? అంటే.. ఔననే అంటున్నారు పరిశీలకులు. ఇటీవల జరిగిన ఐదురోజుల అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో పూర్తిగా స్పీకర్ అనుసరించిన వైఖరిని పరిశీలించిన వారు.. ఆయన దూకుడు బాగుందని.. సీఎం జగన్‌కు కూడా బాగా నచ్చిందని అంటున్నారు. నిజానికి తమ్మినేని సీతారాం ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. తనదైన శైలిలో రాజకీయాలు చేయడంలోను ఆయన పేరు పడ్డారు. టీడీపీ హయాంలో మంత్రిగా ఉన్నా.. ఇప్పుడు స్పీకర్‌గా ఉన్నా..తనకు నచ్చకపోతే.. ఏ పనీ చేయరనే పేరుంది. తొలి ఏడాది స్పీకర్‌గా ఉన్నప్పుడు ఆయన ఈ పంథానే అనుసరించారు. టీడీపీ సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేసే విధానంలో ఒకటికి నాలుగు సార్లు ఆయన ఆలోచించి నిర్ణయం తీసుకునేవారు. ప్రభుత్వ పక్షం నుంచి పెద్ద ఎత్తున సస్పెన్షన్‌పై డిమాండ్లు వినిపించినా తమ్మినేని సీతారాం పట్టించుకోలేదు. అసలు స్పీకర్‌గా జగన్ చాయిస్ తమ్మినేని కరెక్టేనా ? అని వైసీపీ వాళ్లే పెదవి విరిచారు.కానీ, ఏడాది తర్వాత ఆయనలో మార్పు స్పష్టంగా కనిపించింది. ప్రభుత్వం తరఫున ఆయన ఆలోచించడం మొదలు పెట్టారు. మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్‌కు సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే జగన్ చెప్పినట్టు ఇటు బయటా.. అటు సభలోనూ వ్యవహరిస్తున్నారని అంటున్నారు. పైకి ఇది వివాదాస్పదంగా కనిపించినా.. గతంలోనూ ప్రభుత్వానికి అనుకూలంగానే స్పీకర్లు వ్యవహరించిన తీరును ఎవరూ విస్మరించలేరని అంటున్నారు పరిశీలకులు. ఇక, ఈ క్రమంలోనే జగన్‌ను దైవదూతగా కూడా తమ్మినేని సీతారాం సభాపతిగా ప్రస్తుతించడం గమనార్హం.మొత్తానికి జగన్ మనసు దోచుకున్న స్పీకర్ తమ్మినేని సీతారాంకు త్వరలోనే జగన్ మంచి బహుమానం ఇవ్వనున్నారని వైసీపీలో చర్చసాగుతోంది. తమ్మినేనికి మళ్లీ మంత్రి కావాలనేది బలమైన కోరిక. గతంలో టీడీపీ హయాంలో దక్కిన మంత్రి పదవి తర్వాత.. ఆయన వరుస ఓటములు చవి చూశారు. దీంతో ఆ కోరిక తీరలేదు. ఇప్పుడు జగన్ ఆదిశగా ఆలోచిస్తున్నారని అంటున్నారు. తమ్మినేనికి మంత్రి పదవి ఇవ్వడంపై సానుకూలంగా ఉన్నారని చెబుతున్నారు. ఇదే నిజమైతే.. జగన్ నుంచి తమ్మినేనికి మంచి గిఫ్ట్ అందడం ఖాయమైనట్టే.

# పనబాక పోటీ చేస్తారా...



**తిరుపతి, డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక జరగబోతోంది. అయితే ఎన్నడూ లేని విధంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తిరుపతి అభ్యర్థిని ప్రకటించారు. మరోసారి పనబాక లక్ష్మి పోటీ చేస్తారని చంద్రబాబు ప్రకటించారు. ఇది ఎవరూ ఊహించని విషయం. చంద్రబాబు ఏ ఎన్నికలోనూ ఇంత త్వరగా అభ్యర్థులను ప్రకటించలేదు. కానీ ఇప్పుడు ముందు ప్రకటించి తప్పు చేశామా? అన్న టెన్షన్ టీడీపీ నేతలకు పట్టుకుంది. అభ్యర్థిని ప్రకటించిన తర్వాత బీఫారం తీసుకుని కూడా పార్టీ మారిన నేతలున్నారు. గత ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేరును చంద్రబాబు ప్రకటించారు. అయితే ఆయన టీడీపీ ఇచ్చిన బీఫారంను కాదని వైసీపీలోకి వెళ్లి ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. తిరుపతిలో మరోసారి అదే రిపీట్ అవుతుందా? అన్న చర్చ టీడీపీలోనే జరుగుతుండటం విశేషంనిజానికి తిరుపతి ఉప ఎన్నికలో పోటీ చేయడం పనబాక లక్ష్మికి సుతారమూ ఇష్టం లేదు. పనబాక లక్ష్మి తన రాజీకీయ భవిష్యత్ కోసం బీజేపీలోకి వెళతారని ప్రచారం జరిగింది. బీజేపీ నుంచే పోటీ చేయాలని ఆమె భావించారట. ఇదే సమయంలో చంద్రబాబు పనబాక లక్ష్మిని తిరుపతి అభ్యర్థిగా ప్రకటించారు. అయితే తనకు పోటీ చేసేంత ఆర్థిక స్థోమత లేదని, తనను తప్పించాలని పనబాక లక్ష్మి దంపతులు చంద్రబాబుతో మొరపెట్టుకున్నా తానున్నానని హామీ ఇచ్చి పంపినట్లు తెలిసింది. అయితే పనబాక లక్ష్మి చివరి నిమిషంలోనైనా పోటీ నుంచి తప్పుకునే అవకాశాలున్నాయని టీడీపీ నేతలు భావిస్తున్నారు. అది మరింత అవమానకరమని, అందుకే ఆమెను అభ్యర్థిగా చేసిన ప్రకటనపై పునరాలోచించాలని కొందరు నెల్లూరు, చిత్తూరు జిల్లాకు చెందిన నేతలు చంద్రబాబును కోరినట్లు తెలిసింది. అయితే పనబాక లక్ష్మితో తాను మాట్లాడానని, అలాంటిదేమీ జరగదని చంద్రబాబు వారికి భరోసా ఇచ్చినట్లు చెబుతున్నారు. మొత్తం మీద పనబాక లక్ష్మి వ్యవహారం నెల్లూరు, చిత్తూరు జిల్లాల టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది.

# కమలం గూటికి రాయపాటి



**గుంటూరు, డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** రాయపాటి సాంబశివరావు సీనియర్ రాజకీయ నేత. ఆయన దాదాపు మూడు దశాబ్దాల రాజకీయంలో ఎక్కువ కాలం కాంగ్రెస్ లోనే గడిపారు. కాంగ్రెస్‌నే నమ్ముకున్న రాయపాటి సాంబశివరావు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత టీడీపీలోకి జంప్ అయ్యారు. అయితే 2014లో టీడీపీ నుంచి నరసరావుపేట ఎంపీగా గెలిచిన రాయపాటి సాంబశివరావు 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఇక అప్పటి నుంచి టీడీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఏపీలో అధికారంలోకి రాకపోవడంతో పాటు నాయకత్వ సమస్యను కూడా ఎదుర్కొంటోంది. దీంతో రాయపాటి సాంబశివరావు పార్టీలో ఇమడలేకపోతున్నారు. చంద్రబాబు తన కుమారుడి కోసం సత్తెన పల్లి ఇన్‌ఛార్జి పదవిని అడిగినా ఇవ్వలేదు. దీంతో రాయపాటి సాంబశివరావు గత కొన్నాళ్లుగా పార్టీకి దూరంగా ఉంటున్నారు. అయితే ఆయన బీజేపీలో చేరతారన్న ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. పది నెల క్రితమే రాయపాటి సాంబశివరావు తాను బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అయితే ఇప్పటి వరకూ చేరలేదు. దీనికి కారణం ఆయన చిరకాల ప్రత్యర్థి కన్నా లక్ష్మీనారాయణ. కన్నా లక్ష్మీనారాయణ పార్టీ అధ్యక్షుడిగా ఉండటం, రాయపాటి సాంబశివరావు చేరికను ఢిల్లీ స్థాయిలో అడ్డుకోవడంతో ఆయన బీజేపీ కండువా కప్పుకోలేకపోయారు. ఇప్పుడు కన్నా లక్ష్మీనారాయణ కూడా అధ్యక్ష పదవిలో లేరు. ఆయనకు పార్టీలో పెద్దగా ప్రయారిటీ లేదు. సీబీఐ కేసులు కూడా మెడ మీద కత్తిలా వేలాడుతున్నాయి. నేపథ్యంలో రాయపాటి సాంబశివరావు బీజేపీలో చేరేందుకు మళ్లీ సిద్ధమయ్యారని చెబుతున్నారు. ఢిల్లీలో తనకున్న పరిచయాలతో ఆయన సీనియర్ నేతలతో టచ్ లో ఉన్నట్లు చెబుతున్నారు. కమలం పార్టీలో ఇప్పుడు కండువాలు కప్పే సీజన్ నడుస్తుంది. దీంతో రాయపాటి సాంబశివరావు త్వరలోనే బీజేపీలో చేరతారని చెబుతున్నారు. ఈ విషయాన్ని ఆయన తన సన్నిహితుల వద్ద చెప్పినట్లు సమాచారం. మొత్తం మీద కన్నా పదవి ఊడటం.. రాయపాటి సాంబశివరావుకు కలిసి వచ్చేట్లు కన్పిస్తుంది.

# తమ్మినేనికి... బైరెడ్డి స్పీడ్...కారణం ఏమిటీ

**కర్నూలు, డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** సహజంగా ఎక్కడైనా ఎమ్మెల్యే మాటకు విలువ ఉంటుంది. కానీ ఎమ్మెల్యేను డమ్మీ చేస్తూ ఒక ఇన్ ఛార్జి వ్యవహరిస్తున్నారంటే ఆయన వెనక ఎవరున్నారన్న చర్చ జరుగుతోది. నందికొట్కూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆర్థర్ కు, వైసీపీ ఇన్ ఛార్జి బైరెడ్డి సిద్దార్థ రెడ్డికి మధ్య దాదాపు పదమూడు నెలల నుంచి పడటం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తలెత్తిన విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చాయే తప్ప ఏ కొంచెం కూడా కుదుట పడలేదు. తనకు రాజకీయాలపైనే విరక్తి పుడుతుందని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు పరిస్థితికి అద్దం పడుతున్నాయి.బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని వెనక ఉండి ఇద్దరు మంత్రులు, ఒక రాజ్యసభ సభ్యులు నడిపిస్తున్నారన్న టాక్ పార్టీలో బలంగా విన్పిస్తుంది. లేకుంటే జగన్ ఆగ్రహం వ్యక్తం చేసినా సిద్దార్థ రెడ్డి తన దూకుడును ఆపడం లేదంటే వారి అండ పుష్కలంగా ఉందన్న ఆరోపణలు ఎమ్మెల్యే ఆర్థర్ వర్గం బహిరంగంగా ఆరోపిస్తుంది. ఎక్కడా లేని విధంగా వైసీపీ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కేసులు నమోదవుతున్నాయంటే అదే బలమైన కారణమని చెబుతున్నారు.గతంలో ఎమ్మెల్యే ఆర్థర్ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పై కూడా ఆరోపణలు చేశారు. తన నియోజకవర్గంలో మంత్రి అనిల్ అనవసరంగా జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. అలాగే మరో రాజ్యసభ సభ్యుడు కూడా వీరిద్దరి మధ్య పంచాయతీ అనేక సార్లు చేశారు. అయినా ఆయన కూడా ఎమ్మెల్యేకు కాకుండా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడంతో ఆర్థర్ ఎవరికి చెప్పుకోవాలో తెలీని పరిస్థితి నెలకొంది.నిజానికి ఇద్దరూ కలిసి నడిస్తే నందికొట్కూరులో పార్టీ బలోపేతం అవుతుంది. వచ్చే ఎన్నికల్లోనూ విజయం సాధించే అవకాశాలున్నాయి. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే బైరెడ్డి సిద్దార్థరెడ్డి రాజీ పడే ప్రసక్తి లేదనిపిస్తోంది. ఆయన మొండిగా ఎమ్మెల్యేతో ఢీకొంటున్నారు. కర్నూలు జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని పరిస్థితులు నందికొట్కూరులో నెలకొన్నా అధిష్టానం మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తుంది. దీనికి కారణం ఆ ముగ్గురేనంటున్నారు. మరి ఇప్పటికైనా జగన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డిని కంట్రోల్ లో పెడతారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# ఏడాదిగా ఉద్యమించినా ప్రభుత్వం స్పందన లేదు

**పెద్దాపురం డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** అమరావతినే రాజధానిగా కొనసాగించాలని మూడు రాజధానుల నిర్ణయాన్ని వైసీపీ ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని రాజధాని రైతులు 365 రోజులుగా ఉద్యమం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చినరాజప్ప పెర్కొన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను వైసీపీ ప్రభుత్వం అవహేళన చేస్తోంది రాజప్ప మండిపడ్డారు. రాజధాని కోసం తమ ప్రాణ సమానమైన భూములను రైతులు త్యాగం చేశారని జగన్ వ్యక్తిగత ద్వేషం, ధనదాహంతో జగన్ రెడ్డి అమరావతిని చంపేస్తున్నారని రాజప్ప అన్నారు. కేవలం జగన్మోహన్ రెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసమే మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజుకి అనగా డిశంబర్ 17 నాటికీ అమరావతి కోసం రైతుల ఉద్యమం 365 రోజులకు చేరుకోందని అయన అన్నారు. అమరావతి రైతులకు సంఘీభావంగా చినరాజప్ప అధ్వర్యంలో పెద్దాపురం పట్టణం జగ్గంపేట రోడ్డు జంక్షన్ (గుర్రాల సెంటర్) నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ దర్గా సెంటర్, శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి వీధి, పెద్దాపురం మెయిన్ రోడ్డు మీదుగా మున్సిపల్ సెంటర్, మహారాణి కళాశాల, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి గుడి (పెద్ద ఆంజనేయ స్వామి గుడి), మఠం సెంటర్, క్లాక్ టవర్ జంక్షన్ మీదుగా సామర్లకోట పట్టణ రైల్వే స్టేషన్ వద్ద ర్యాలీ ముగిసినది.

# మీడియా మీటింగుల్లో బొత్సతత్తరపాటు

**విజయనగరం, డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** ఈ మాట అంటోంది.. ఎవరో కాదు.. మంత్రి సన్నిహితులు, మిత్రులు, బంధువులే..! మా నాయకుడు ఏం మాట్లాడినా వివాదమే.. అంత సీనియార్టీ ఉండి కూడా ఆయన ఏమీ చేయలేకపోతున్నారు. ఆయన మంచోడే అయినా.. నోట్లో శని ఉందా ఏమో..! అని అందరూ అనేస్తున్నారు. ఇంతకీ ఆయనెవరు ? అనేగా సందేహం.. ఆయనెవరో కాదు.. జగన్ కేబినెట్‌లో మంచి పొజిషన్‌లో ఉన్న మంత్రి బొత్స సత్యనారాయణ. కాంగ్రెస్ హయాం నుంచి కూడా ఆయన రాజకీయాల్లో మంచి దూకుడు ప్రదర్శించే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఇక, జగన్ కేబినెట్‌లో ఆయన మంచి పోర్ట్ ఫోలియో కొట్టేశారు. జగన్ కూడా సీనియర్ నాయకుడైన బొత్స సత్యనారాయణకు మంచి ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే.. అనూహ్యంగా ఆయన సీనియార్టీనే ఆయనకు ఇబ్బందిగా మారింది. ఇటీవల కాలంలో ఆయన రాజధానిపై చేసిన వ్యాఖ్యలు, రైతులపై చేసిన కామెంట్లను మీడియా మంచి వనరుగా మార్చుకుంది. ఆయన ఎక్కడ మీడియా సమావేశం పెట్టినా.. మీడియాకు ఆయన బాగా దొరికిపోతున్నారనే వాదన వినిపిస్తోంది. బొత్స సత్యనారాయణ మాట్లాడేది ఆయనకే అర్ధం కాదనే వాదన ఉంది. దీనికితోడు.. అర్ధం లేదని వాదనతో తప్పులు మాట్లాడడంతో అడ్డంగా బుక్కవుతున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఎక్కడ ఉంది సార్ ? అని ఓ మీడియా మిత్రుడు ప్రశ్నిస్తే.. ఆగి ఆగి సమాధానం ఇచ్చిన బొత్స సత్యనారాయణ ఒకటి రెండు రోజుల్లో మీకే తెలుస్తుందిగా..! అంటూ చెప్పుకొచ్చారు. ఇది సోషల్ మీడియాలో భారీగా వైరల్ అయింది. ఇలాంటి మంత్రులా మన ఖర్మ అనే కామెంట్లు పడ్డాయి. ఇదొక్కటే కాదు.. గతంలోనూ ఆయనపై తీవ్ర విమర్శలు.. కామెంట్లు పడ్డాయి. రాజధానిలో ఏముంది శ్మశానం అన్నప్పుడు.. చాలా మంది.. బొత్స సత్యనారాయణకు యాంటీగా పెట్టిన పోస్టులు నెలల తరబడి వైరల్ అయ్యారు. ఇక, బొత్స సత్యనారాయణ మీడియా మీటింగ్ అంటే.. ట్రాన్స్‌లేటర్‌ను పెట్టుకోండి సార్.. అనే కామెంట్లు సీఎంవో వర్గాల్లో వినిపిస్తున్నాయట. ఇలా.. మొత్తంగా పరిస్థితిని గమనిస్తే.. బొత్స సత్యనారాయణ మంచి నాయకుడే సీనియార్టీ ఉన్న నాయకుడే అయినా తత్తరపాటు.. సబ్జెక్ట్ లేమి బొత్స సత్యనారాయణకు అదే ఇబ్బందిగా ఉందన్నది వాస్తవం. మరి బొత్స సత్యనారాయణ మారతారో? లేదో ?

# ఈ సారి పార్థసారధికి పెద్ద పోస్టే

**విజయవాడ, డిసెంబర్ 17, (ప్రజాపాలన) :** కృష్ణా జిల్లా రాజకీయాల్లో వైసీపీ నేతల ప్రాధాన్యం అనూహ్యంగా మారిపోయిందని అంటున్నారు పరిశీలకులు. ఇద్దరు బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు మంత్రి రేసులో ఉన్నారు. వీరిలో అందరికీ తెలిసిన మాజీ మంత్రి కొలుసు పార్థసారథి దూకుడుగా ఉన్నారని అందరూ అనుకున్నారు. వాస్తవానికి గత కేబినెట్ ఏర్పాటు సమయంలోనే తన సీనియార్టీకి గుర్తింపుగా మంత్రి పదవిని ఇస్తారని ఆయన అనుకున్నారు. అయితే అనూహ్యంగా ఈ అవకాశం నెల్లూరుకు చెందిన అనిల్‌కుమార్‌కు దక్కింది. దీంతో ఒకింత అలిగిన ఆయన అంతేకాదు జగన్ ఆయనకు విప్ అవకాశం ఇచ్చినా సున్నితంగా తిరస్కరించారు. దీంతో విప్ పదవి ఇదే జిల్లాకు చెందిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే ఉదయభానుకు దక్కింది. ఆ తర్వాత పరిణామాల్లో టీటీడీ బోర్డు మెంబర్ పదవిని ఇచ్చారు.

ఈ క్రమంలోనే వచ్చే మంత్రి వర్గ విస్తరణలో అయినా పార్థసారథికి మంత్రి పదవి దక్కుతుందని ఆయన ఆశలు పెట్టుకున్నారు. గతంలో పార్థసారథికి వైఎస్ 2009లో తన కేబినెట్లో మంత్రి పదవి ఇచ్చారు. నాడు జిల్లా లో బలంగా ఉన్న కమ్మ, కాపు నేతలను కాదని బీసీ కోటాలో పార్థసారథికి మంత్రి పదవి ఇచ్చి వైఎస్ సంచలనం క్రియేట్ చేశారు. అయితే ఇప్పుడు పార్థసారథి సీన్ రివర్స్ అయిన పరిస్థితే కనిపిస్తోంది. యాదవ కోటాలో సారథి మంత్రి పదవిపై ఆశతో ఉన్నా ఇదే కోటాలో మంత్రిగా ఉన్న అనిల్‌ను తప్పించేందుకు జగన్ ఇష్టపడడం లేదని జిల్లా పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇక జిల్లాలో బీసీల్లోనే మరో వర్గం నేతగా ఉన్న పెడన ఎమ్మెల్యే జోగి రమేష్ దూకుడుగా ఉండడంతో పాటు గౌడ కోటాలో ( గౌడ ఉపకులాల మంత్రి మాత్రమే ఉన్నారు) మంత్రి అంటూ ఎవ్వరూ లేకపోవడంతో జగన్ జోగి రమేష్ పై సానుకూల ధృక్పథంతో ఉన్నట్టు తెలుస్తోంది. ఇక బీసీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో జోగి రమేష్ బాగానే పనిచేశారనేది వైసీపీ టాక్. ఇది కూడా జగన్‌ను ఆకర్షించిందంటున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లోనూ జోగి దూకుడుగా వ్యవహరించారు. సీఎం జగన్ ను ఆకాశానికి ఎత్తేశారు. బీసీలకు రాజ్యాధికారం అందించేలా జగన్ వ్యవహరించారని, 132 కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు వందల సంఖ్యలో డైరెక్టర్ పోస్టులు ఇచ్చారని పేర్కొంటూ.. జగన్‌పై ప్రశంసలు కురిపించారు. అదే సమయంలో ధర్మాన లాంటి సీనియర్లతో కేబినెట్లో పనిచేసిన సారథి పూర్తి సైలెంట్ అయ్యారు. ధర్మానకు మంత్రి పదవి లేకపోయినా అసెంబ్లీలో తన వాక్చాతుర్యంతో జగన్ మనస్సు గెలుచుకుంటున్నారు.

# రైతుల పోరాటానికి మద్దతుగా కొవ్వొత్తుల ప్రదర్శన



**నందిగామ, డిసెంబర్ 17, ప్రజా పాలన :** రైతు సంఘం ప్ర జా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పిలుపులో భాగంగా అడవిరావుల పాడులో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమా న్ని ఉద్దేశించి సిఐటియు నంది గామ మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవ సాయ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ చట్టాలు అంబానీ అద్వాని వంటి బడా పె ట్టుబడిదారుల ప్రయోజనాల కోసం తెచ్చినవి. అవి రై తు వ్యవసాయ రంగాన్ని నష్టదాయకమైన చట్టాలు 500 రైతు సంఘాలు పోరాడుతున్న గత 20 రోజులు గా ఎముకలు కొరికే చలిని లెక్కచేయకుండా లక్షలాది మంది రైతాంగం మహిళలతో కలిసి సహా ఢిల్లీలో పో రాడుతున్నాం రైతుల పోరాటానికి మద్దతుగా. దేశం లో ఉన్న రైతాంగం మొత్తం పెద్ద ఎత్తున ఈ పోరాటం లో పాల్గొనాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు అడ్డ గిరి. వెంకటేశ్వరరావు, ఆకుల శ్రీనివాస రావు ,బండారు గాడిపార్తి వెంకటేశ్వర్లు, గాడి పత్రి రా జా, షేక్ నాగుల్ మీరా, ఆకుల తిరుపతిరావు, గాడి వ ర్తి బుల్లబ్బాయి, ఆకుల పుల్లయ్య ఆకుల. అనిల్, రై తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీల అభ్యున్నతికి వైసీపీ ప్రభుత్వం పెద్దపీట

### బీసీ కార్పొరేషన్ చైర్మన్లకు, డైరెక్టర్లకు శుభాకాంక్షలు

### నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



**గుంటూరు, ప్రజాపాలన :** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపీట వేసి, వారు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు నరస రావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయ లు వెల్లడించారు. ఈరోజు ప్రమాణం స్వీకా రం చేస్తున్న.. బీసీ కార్పొరేషన్ చైర్మన్లకు, డైరెక్టర్లకు ఎంపీ కృష్ణదేవ రాయలు శుభాకాంక్షలు తెలిపారు. బిబీసీల సంక్రాంతిలి కార్యక్రమం ద్వారా పండగలా నేడు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్నింటా ముఖ్య పాత్ర పోషించే బీసీలు.. 'బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ క్యాస్ట్' అని నిరూపిస్తూ...ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారికి సముచిత స్థానం కల్పించారని పేర్కొన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ దిశగా గతంలో ఉన్న కార్పొరేషన్ల సంఖ్యను పెంచి మొత్తం 139బీసీ కులాలకు గాను 56 కార్పొరేషన్ చైర్మన్లను, 672డైరెక్టర్లను ఏర్పాటు చేశారని తెలిపారు. మహిళలకు అగ్రభాగం కల్పిస్తూ.. 29మందిని చైర్మన్లుగా నియమించారని హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గడిచిన కాలంలో.. 2.71కోట్ల మందికి గాను రూ. 38,519కోట్లు ఖర్చు చేసి, వారి సంక్షేమానికి అత్యధిక ప్రధాన్యతనిచ్చిందని వెల్లడించారు. కార్పొరేషన్‌ల ఏర్పాటు ద్వారా అణగారిన బీసీ కులాల్లో ఆత్మ విశ్వాసం పెరిగిందని స్పష్టం చేశారు.

## చందర్లపాడు మండల ఎస్సైగా ఏసోబు



**చందర్లపాడు డిసెంబర్ 17 ప్రజాపాలన :** చందర్లపాడు నూతన ఎస్సైగా యేసోబు గురువారం మధ్యాహ్నం నాలుగు గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఈసం దర్భంగా అయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఖచ్చితత్వం పాటిస్తానన్నారు. ప్రజలకు అందుబా టులో ఏక్షణమైనా ఉ ంటానన్నారు.

## పివి రావు వర్ధంతి ఘనంగా నిర్వహించిన మాలమహానాడు



**విజయవాడ ప్రజాపాలన :** నాడు మాలల అంతా విధిగా మాల ల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు వర్ధంతిని నిర్వహించి ఆయనకు ఘనమైన నివాళులు అర్పించండి మాలమహానాడు బృందం విజ్ఞప్తి బంజారాహిల్స్ రోడ్ నెంబర్ వన్ లోని మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య మాట్లాడుతూ దేశవిదేశాల్లోని మాలల అంత 22 12 2020 నాడు మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ శ్రీ పివి రావు గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ లలోని 59వ ఏబిసిడి గ్రూపులుగా విభజించి దాన్ని వ్యతిరేకిస్తూ 25 సంవత్సరాల క్రితం మా తరపున ఆత్మగౌరవ పోరాటం చేసేందుకు నేనున్నానని ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలు నష్టాలు సంభవించి ఉన్నప్పటికీ ధైర్యంగా ఉద్యమాన్ని నడిపి వివిధ కోర్టు మెట్లు ఎక్కి ఎస్సీ వర్గీకరణ చెల్లదని 2004లో భారత అత్యున్నత న్యాయస్థానం ద్వారా స్పష్టమైన తీర్పును సాధించి అతిపెద్ద విజయాన్ని చేకూర్చిన పోరాటయోధుడు పివి రావు గారిని చెన్నయ్య కొనియాడారు. ఆయన లేకపోతే మాలమహానాడు స్థాపించి ఉండకపోతే అడ్డంకులకు వెరవకుం డా పోరాడి ఉండకపోతే పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకుంటేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది అనినెమరు వేసుకున్నారు . చలో సెక్రటేరియట్ ముట్టడి ఆందోళనలో పోలీసుల ఫైరింగ్ లో మృతవీరులు నారా యణ అక్కడికక్కడే మరణించారు పివి రావు గారి తలకు తీవ్రమైన గాయాలు తగిలాయి నడుము విరిగి చావుచివరి వరకు నేను వెళ్లి వారం రోజుల పాటు కోమాలో ఉండాల్సి వచ్చిందని ఆ సంఘటన మరువ లేనిదని చెన్నయ్య వెలిబుచ్చారు. పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టిస్తున్న ప్రయత్నాన్ని త్రిప్పి కొట్టేందుకు ఢిల్లీ వెళ్లి అక్కడే 22 డిసెంబర్ 2005 నాడు ఆకస్మిక మరణం చెందిన త్యాగమూర్తి మన పివి రావుని అలాంటి మహనీయుని త్యాగాన్ని ప్రతి మాలగుర్తుకు తెచ్చుకవాలని ఆయన వర్ధంతి నాడు ఘనమైన నివాళులు అర్పిం చి కృతజ్ఞతలు కనబరచాలని ప్రతి ఒక్కరిని కోరారు ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి వాడాల భాస్కర్ యూత్ అధ్యక్షుడు రమేష్ గణేష్ శ్రావణ్ పాల్గొన్నారు

## ముస్లిం సంచారజాతుల కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన సయ్యద్ ఆయుబ్



**చీరాల(ఒంగోలు) (ప్రజాపాలన) :** 'బీసీలంటే బ్యాక్‌వర్డ్ కాదు-సమాజానికే బ్యాక్‌బోన్స్" అని చాటిచెప్పేరీతిలో వారిని రాజకీయంగా.. సామాజికంగా.. ఆర్థి కంగా.. బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 139 కులాలను 56 కార్పొరేషన్లుగా గుర్తించి, వాటికి ఛైర్మన్లు, డైరెక్టర్లను నియమించి రాష్ట్రంలో సరికొత్త నాయకత్వానికి శ్రీకారం చుట్టారు. చీరాలలో చీరాల నియోజకవర్గ వైసిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మైనారిటీలకు పెద్దపీటవేయాలనే ఉద్దేశంతో, రాష్ట్ర ముస్లిం సంచారజాతుల కార్పొరేషన్ డైరెక్టర్‌గా చీరాలకు చెందిన సయ్యద్ ఆయుబ్‌ని సిఫార్సు చేయటం జరిగింది. జగన్ నేతృత్వంలో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్‌స్టేడియంలో జరిగిన "బీసీల సంక్రాంతి" కార్యక్రమంలో సయ్యద్‌ఆయుబ్ డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్‌కి మరియు ముఖ్యమంత్రి వైయస్ జగన్ కి, సయ్యద్ ఆయుబ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## చీరాల క్రిస్టల్ హోండాలో నూతన వాహన మోడళ్లను ఆవిష్కరించిన కంపెనీ డైరెక్టర్లు

**చీరాల (ఒంగోలు) :** హోండా టూవీలర్ ఇండియా వారు, కొత్తగా మార్కెట్లోకి విడుదల చేసిన, హోర్నెట్ రెప్సోల్ హోండా ఎడిషన్ డియో రెప్సోల్, యాక్టివా 6జి 20వ వార్షికోత్సవ ఎడిషన్, మోడళ్లను, చీరాల సాల్మన్‌సెంటర్‌లో గల, క్రిస్టల్‌హోండా షోరూంలో, కంపెనీ డైరెక్టర్లు కంకట శివప్రసాద్, కంకట వెంకటేశ్వర ప్రసాద్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టల్ హోండా స్టాఫ్, కస్టమర్లు పాల్గొన్నారు.

## ఘనంగా నవ్య కేబుల్ ఎండీ బర్త్ డే వేడుకలు!



**చీరాల(ఒంగోలు) (ప్రజాపాలన) :** వైసిపి యువనాయకుడు నవ్య కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ బుజ్జి బర్త్ డే వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆమంచి అభిమానులు సమక్షంలో ఆయన బర్త్ డే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బుజ్జికి పలువురు అభినందనలు తెలిపారు. చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నేటి. రవి, న్యాయవాది తులసి, గాజుల శ్రీహరి, సల్లూరి సత్యానందం, కోటి దాసు, పవన్ కుమార్, షబ్బీర్, నాగ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు, ఏఎంసీ డైరెక్టర్ కనపర్తి బజ్జిబాబుని, కాగితాల సతీష్‌ని పరామర్శించిన ఆమంచి





**చీరాల(ఒంగోలు), (ప్రజాపాలన :** మత్స్యకారుల సమస్యను పరిష్క రించటానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ డిసెంబర్ 13 వ తారీఖున చీరాల పర్యటన సందర్భంగా, ఓడరేవు వెళ్లే సంద ర్భంలో వైఎస్సార్సీపీనాయకుడు, ఏఎంసీ డైరెక్టర్ కనపర్తి బజ్జిబాబుని మరియు కాగితాల సతీష్ ని పథకం ప్రకారం, కరణం బలరాం అనుచరులు మార్గమధ్యంలో ఆపి,కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన విదితమే.

ఈ సందర్భంగా కనపర్తి బజ్జి బాబుని, వారి నివాసంలో చీరాల నియోజక వర్గ వైసిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పరామర్శిం చటం జరిగింది. మరియు అదే దాడిలో గాయపడిన కాగితాల సతీ ష్‌కి కూడా ధైర్యం చెప్పడం జరిగిం ది. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం వదిలిపెట్ట దని, బాధితులకు న్యాయం జరిగే వరకు తాను వదిలి పెట్టనని హామీ ఇచ్చారు.

అలానే ఇరువురికీ ఆరో గ్య పరిస్థితిని వాకబు చేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నేటి రవి, ఏఎంసీ డైరెక్టర్ చుక్కా శివ, మాజీ కౌన్సిలర్ గుద్దంటి సత్యం, మాజీ ఎంపీటీసీ తులసీ రామ్, వైఎస్సార్సీపీ నాయకులు సల్లూరి సత్యానందం, పైడి రాజేష్ , కోటి దాసు, శీలం శ్యాం , డేటా దివాకర్, బక్కా శివ ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, దిడ్ల సుజ్ఞానరావు, గలాభాబాబు,పాపిశెట్టి సురేష్, మేరిగ ఇషాకు,యతం క్రాంతి , సల్లూరి అనిల్ మరియు వైస్సార్సీపీ యువత, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన మహిళలను ఆసుపత్రికి తరలించిన వీఆర్వో



**చల్లపల్లి - (ప్రజాపాలన) :** పాము కాటుకు గురైన ఓ మహిళను విఆర్ఓ ఆస్పత్రిలో చేర్పించిన సంఘటన గురువారం చోటు చేసుకుంది చల్లపల్లి మండల పరిధిలోని వెలువోలు గ్రామానికి చెందిన జి దుర్గాను పాము కాటు వేసింది ఆమెను కుటుంబ సభ్యులు నాటు వైద్యం వద్దకు తీసుకు వెళ్ళగా విషయం తెలుసుకున్న స్వచ్ఛ యార్లగడ్డ రథసారథి విఆర్ఓ తూము వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను కలిసి నాటువైద్యం నమ్మకూడదని ప్రమాదకరమని తెలియజేసి తరువాత జరిగే ప్రమాదంపై అవగాహన కల్పించారు విఆర్ఓ చొరవతో వెంటనే మొవ్వ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అక్కడ వైద్యులు వెంటనే చికిత్స చేయగా ఆమె పరిస్థితి అదుపులోనే ఉందన్నారు చొరవ చూపిన విఆర్వో వెంకటేశ్వరరావును పలువురు అభినందించారు.

## ఆటో, బైకు ఢీ.. ఇద్దరికి గాయాలు



**గుంటూరు - (ప్రజాపాలన) :** మండల పరిధిలోని నారాకోడూరు గ్రామం వద్ద ప్రమాదవశాత్తు ఆటో,బైకు ఢీ కొన్నా యి ఈ ప్రమాదంలో కోటేశ్వరరావు (60), రాజు(28) అనే ఇద్దరు కు కుడికాళ్ళు ఇరిగి నాయి చికిత్స కొర కు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు చేబ్రోలు ఎస్ఐ సిహెచ్ కిషోర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

## మలబార్ ఫెయిర్ ప్రైస్ ప్రామిస్

MALABAR PROMISE

**విజయవాడ, ప్రజాపాలన:** మలబార్ గోల్డ్ & డైమండ్స్ తమ కొనుగోలు దారుల కోసం ' మలబార్ ఫెయిర్ ప్రైస్ ప్రామిస్'ను పరిచయం చేసిం ది. భారత దేశ వ్యాప్తంగా ఒకే ధర విధానంతో వినియోగదారులకు ప్రయోజనం కలిగించే ఉద్దేశ్యంతో మలబార్ బ్రాండు ఇటీవల ప్రవేశ పెట్టిన 'వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ 'పద్ధతికి ఇది కొనసాగింపు. మలబార్ గ్రూపు చైర్మన్ ఎం.పి. అహ్మద్ ఈ కొత్త విధానం గురించి మాట్లాడుతూ 'ఫెయిర్ ప్రైస్ ప్రామిస్' ద్వారా విలువైన మా కొనుగోలుదారు లందరికీ వారు వెచ్చించిన ధనానికి తగిన విలువ అందిస్తామని తెలి పారు. కొనుగోలుదారులకు ఇచ్చే డిస్కౌంట్ కస్టమర్లు జరిపిన బేర సారాలపై ఆధారపడి ఉంటుంది కాబ ట్టి ఆభరణాలకు చెల్లించే ధర నిజ మైన ధర ఒకేలా ఉండదని చాలా మంది కొనుగోలుదారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందిని పరిష్కరించడం కోసం అవసరమైన పారదర్శకతను తీసు కురావాలని మేము కోరుకున్నాము. మలబార్ ఫెయిర్ ప్రైస్ ప్రామిస్ పద్ధతి ప్రవేశ పెట్టడం మరియు ఆభరణాల తయారీ చార్జీలు 4.9 % నుండి వసూలు చేయడం ద్వారా ఆభరణాల ధర అందరికీ ఒకేలా ఉ ంటుంది అన్నారు. కొనుగోలుదారులు కేంద్రంగా మలబార్ బ్రాండ్ చేపట్టిన మరో చర్యగా వినియోగదారులు దీనిని చూస్తారని మలబార్ గ్రూప్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఓ అషర్ నమ్మకంగా ఉన్నారు . "మలబార్ గోల్డ్ &డైమండ్స్" వద్ద ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు మలబార్ ఫెయిర్ ప్రైస్ ప్రామిస్ తో పాటు మేము అందించే ఇతర ప్రయోజనాలతో కలిపి చూడాలి . నాణ్యతకు సంబంధించి మా ఆభరణాలు బైబ్యాక్ గ్యారంటీ ఇతర ప్రయోజనాలతో ఈ సీజన్లో ఆభరణాల కొనుగోలు విషయంలో అత్యుత్తమ గమ్యస్థానంగా మారింది.

## మరనాత పెంతుకోస్తు చర్చిలో సెమిక్రిస్మస్ వేడుకలు



**చల్లపల్లి (ప్రజాపాలన) :** మరనాత పెంతుకోస్తులో షిప్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల పరిధిలోనే లక్ష్మీపురం కాలనీలో సెమిక్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు పాస్టర్ ఈపూరి షద్రక్, పెనుమాక ఇస్సాకులు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు క్రిస్మస్ కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు బాల బాలికలు క్రైస్తవ గీతాలు ఆలపిస్తూ నృత్యం చేశారు చిన్నారుల క్రైస్తవ గీతాలు ఆకట్టుకున్నాయి

## అక్రమ నిర్బంధాలను ఖండించిన సిపిఐ పట్టణ ప్రధాన కార్యదర్శి జూనేబోయిన శ్రీనివాసరావు



**జగ్గయ్యపేట –(ప్రజాపాలన)** : జగ్గయ్యపేట పట్టణంలో సిపిఐ పట్టణ ప్రధాన కార్యదర్శి,ప్రముఖ న్యాయవాది జూనేబోయిన శ్రీనివాసరావు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈరోజు నవ్యాంధ్ర ఏకైక రాజధానిగా అమరావతి ఉండాలని, సంవత్సర కాలంగా రాజధాని రైతులు చేస్తున్న దీక్షలకు మద్దతుగా తెలుగుదేశం,వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రాజధాని జయ భేరి సభకు వెళ్తున్న తమను కరోనా నిబంధనల పేరుతో అక్రమ గృహనిర్బంధం చేయడం ఆయన ఖండించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని జయ భేరి సభకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని,కానీ పోలీసులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి అనుమతులు లేవని తనను గృహ నిర్బంధం చేశారని,ఈ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి, మంత్రులు,శాసనసభ్యుల కార్యక్రమాలకు ఎటువంటి కరోనా నిబంధనలు ఉండవా అని ఆయన ప్రశ్నించారు?ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ఇలాంటి గృహనిర్బంధం చేయటం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని,ఆనాడు ప్రతిపక్ష హెూదాలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రుల కోసం 33 వేల ఎకరాల తో అమరావతి రాజధాని గా ఉండ టం తనకు ఆమోదమే అని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని,ఈరోజు మూడు రాజధానులంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి కొత్త డ్రామాకు తెరలేపారని, ఒక రాజధాని ని పూర్తిగా నిర్మించలేని వారు మూడు రాజధానులు ఎలా కడతారు అని ఆయన ప్రశ్నించారు.

# వరి కొనుగోలులో తేమ పేరుతో ప్రైవేట్ వ్యక్తుల చేతివాటానికి గురౌతున్న రైతులు

**జగ్గయ్యపేట –(ప్రజాపాలన)** :కేంద్ర ప్రభుత్వం నూతన రైతు బిల్లు ప్రవేశ పెట్టి రైతులు దేశం వ్యాప్తంగా ఆందోళనలు చెందుతున్న తరుణంలో,రాష్ట్ర ప్రభుత్వం కనీస వరికి మద్దతు ధర క్వింటాకి సుమారు 1880 రూపాయలను ప్రకటించిన సంగతి తెలిసిందే.రైతులకు అన్యాయం చేయకోడదని ఆర్.బి.కె, సొసైటీల ద్వార రైతుల నుండి ఆన్ లైన్ చేసి ధాన్యం కొనుగోలు చేస్తుంది. జగ్గయ్యపేట ప్రాంతంలో అనుమంచిపల్లి సమీపంలో ప్రైవేట్ రైస్ మిల్లు వారి నుండి రైతుల వద్ద నుండి వరి కొనుగోలు జరుగుతుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నూతన రైతు బిల్లు ఇంకా కార్య రూపం దాల్చకముందే అనుమంచిపల్లి రైస్ మిల్లు నుండి కొంతమంది దళారులు గుత్తేదారులుగా ఏర్పడి రైతుల వద్దకు వెళ్ళి 77 కేజిల వరి ధాన్యాని 1100 రూపాయల నుండి 1250 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనితో పాటు బస్తాకి 2 కేజిలకి పైబడి తరుగును తీస్తున్నారని,గ్రామాలలో



ఎలక్ట్రానిక్ కాటాలతో కాకుండా మాములు కాటాలతో తూకాలు వేస్తున్నారని, తేమ పరిశీలనలో కూడా వాస్తవానికి రైతులు అన్యాయమౌతున్నామని కొంతమంది రైతులు తెలియజేసారు. ఇప్పటికే తుఫాన్ దెబ్బకి రైతులు దెబ్బ తినటమే కాకుండా వరి దిగుబడి సగానికి పడిపోయి రోడ్డుపాలైన రైతులను ప్రభుత్వం ఆదుకోవల సింది పోయి,మూలేగా నక్క మీద తాటి కాయ పడ చందంగా రైతుల దిగుబడి పై అంక్షలు విధించి రైతులకు కడగలు చూపించటం సరైంది కాదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతుల వద్ద వరి ధాన్యాని తేమ శాతంతో సంబంధం లేకుండా,రంగు మారిన ధాన్యానికి కూడా క్వింటాకి 1880 రూపాయల చొప్పున రైతు దగ్గర నుండి ప్రభుత్వం కొనుగోలు చేయాలని పలువురు రైతులు ప్రభుత్వాని కోరుతున్నారు.

## ముగిసిన పల్నాటి వీరారాధన ఉత్సవాలు





**కారంపూడి, ప్రజాపాలన :** పల్నాటి వీరారాధన ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు కల్లిపాడు ఘనంగా జరిగింది.
గురువారం రాష్ట్ర నలు మూలల నుండి వచ్చిన వీరాచార వంతులు తమ దైవాలను పట్టణం లో ఊరేగింపు నిర్వహించారు. ఆనాడు పల్నాటి యుద్ధంలో భీకర పోరు జరిగింది. యుద్ధంలో అనేక మంది మృతి చెందారు. మృతుల్లో 66 మంది వీర సైనికులు మృతి చెందారు. వారిని స్మరించుకోవడానికి బ్రహ్మనాయుడు యుద్ధంలో తమకు అపజయం కలిగిందని 66 మంది మృత వీరులకు ప్రతి ఏటా స్మరించుకునే విధంగా వీరారాధన ఉత్సవాలు జరుపుకోవాలని పిడుగు వంశానికి చెందిన వారిని పీఠాధిపతిగా ఏర్పాటు చేసి బ్రహ్మనాయుడు గుత్తికొండ బిలంలోనికి తపస్సుకు వెళ్తాడు. ఉత్సవాలలో దైవాలు పట్టణంలో గ్రామోత్సవం జరిపి పోతురాజు గుట్ట వద్ద ఉన్న కల్లితంగెడ మండల పై ఓరుగుతాయి. దీంతో వీరాచార వంతులు తమ ఆయుధాలు (కొనతములు) నాగులేరు (గంగదారి మడుగు) స్నానం చేయించి తిరుగు ప్రయాణం పడతారు. దీంతో పల్నాటి వీరరాధనా ఉత్సవాలు ముగిశాయి. పల్నాటి వీరారాధన ఉత్సవాల సందర్భం గా పీఠాధిపతి ఆచారా వంతులకు కరోనా నేపథ్యంలో సమాచారం ఇవ్వనప్పటికీ తమ ఆచారం కొనసాగించుకునేందుకు తెలుగు రాష్ట్రాలలో ఉన్న వివిధ ప్రాంతాల నుండి వీరాచారవంతులు, పిన్న పెద్దలు, కన్నమనిడులు తమ మొక్కుబడులను వీర్ల దేవాలయం, చెన్నకేశవ దేవాలయం, వీర్ల అంకమ్మ దేవాలయం లో మొక్కుబడులు చెల్లించు కున్నారు.వీరాచార వంతులు ఉత్సవాలకు వస్తారని అధికారులకు తెలిసినప్పటికీ కనీసం వారికి సరైన సదుపాయాలు కల్పించడంలో విఫల మయ్యారని చెప్పుకోవచ్చు. వివిధ ప్రాంతాలలో వచ్చిన ఆచార వంతు లు రాత్రివేళల్లో చలికి గజగజ వణికి పోయారు. మంచినీటి సౌకర్యం క ల్పించడంలో కూడా అధికారులు విఫలమ య్యారని కూడా చెప్పుకోవ చ్చు. ఉత్సవాలకు ఆచార వంతులు మాత్రమే వస్తారని ఎస్సై గల్లా రవికృ ష్ణ పోలీస్ ఉన్నత అధికారులకు తెలపడంతో గురజాల, మాచర్ల, రెం టచింతల, దాచేపల్లి దుర్గి మండలాల నుంచి పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఎక్కడా కూడా అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీ సులు గస్తీ నిర్వహించారు.

## విద్యుత్ వాడకం మీటర్ల ద్వారానే ఉండాలి

– యన్. జి. ఓ. సంస్థ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ



**నరసరావుపేట, ప్రజాపాలన :** జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ఎన్జీవో సంస్థ ప్రతినిధి భాషా రావిపాడు గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవా కార్యాలయం వద్ద విద్యుత్ వాడకం దారులకు అవగాహనా కార్యక్రమము చెప్పట్టారు అని ఆ సంస్థ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మా యన్. జి. ఓ సంస్థ ద్వారా నాల్గవ రోజు జాతీయ ఇంధన పొదుపు పై ఆడియో ద్వారా, కరపత్రాలు పంపిణీ ద్వారా ప్రచారం చేశాము అని పేర్కొంటూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వాడకం మీటర్ల ద్వారానే ఉండాలి అని విద్యుత్ చౌర్యము నేరము అని,స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ పరికరాలు వాడాలి అని విద్యుత్ పొదుపు లో భాగంగా యల్. ఈ. డి బల్బు లు వాడాలి అని ప్రజలకు అవగాహన కలిపించాము అని తెలిపారు.

## పంచాయతీ అనుమతులు లేకుండా ప్లాట్ల అమ్మకాలు

ప్రభుత్వ ఆదాయానికి గండి



**బెల్లంకొండ, డిసెంబర్ 8, ప్రజా పాలన :** బెల్లంకొండ మండల పరిధిలోని గంగిరెడ్డి పాలెం పంచాయితీ పరిదిలో అడ్డరోడ్డు వద్ద అక్రమ లే అవుట్లు వేసి అమ్మకాలు జరుగుతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు భూ బకాసురులు ప్లాట్లుగా మలచి ప్రభుత్వ ఆదాయాల కు గండి కొడుతూ లక్షల రూపాయలు జేబులు నింపుకుంటున్నా పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన ఆపక పోగా ఫలానా వ్యక్తి ఫిర్యాదు చేస్తున్నాడని ఫోన్ నెంబర్ తో సహా అధికారులు అక్రమ ప్లాట్లు వాళ్లకు ఇస్తున్నారు ఈ విషయంపై పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## అయ్యప్ప స్వామి విగ్రహాల ఊరేగింపు



**కంచికచర్ల డిసెంబర్ 17 (ప్రజాపాలన) :** పట్టణంలోని శివ సాయి క్షేత్రం నందుగల అయ్యప్ప స్వామి దేవస్థానం నుంచి గురువారం ఉదయం మణికంఠ భక్త బృందం ఆధ్వర్యంలో కేరళ తంత్రీ పప్పా గురు స్వామి సా రథ్యంలో అయ్యప్ప స్వామి విగ్రహాల ఊరేగింపు మరి యు నగర సంకీర్తనం నిర్వహించారు. స్థానిక శివ సాయి క్షేత్రం నుంచి పట్టణంలోని రహదారితో పాటు ప లు ప్రాంతాలలో ఊరేగింపు నిర్వహించి అనంతరం పరిటాల గ్రామంలో అయ్యప్ప స్వామి విగ్రహాల ఊరే గింపు నిర్వహించారు. సాయి మణికంఠ భక్త బృందం వారి మేళతాళాల నడుమ చిన్నిస్వామి అయ్యప్ప స్వామి భక్తి గీతాలాపనగావించారు. అయ్యప్పస్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసా దాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పప్పా స్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి దేవస్థా నం గొల్లపూడి అయ్యప్ప స్వామి దేవస్థానం అని ప్ర స్తుతం ఏడు వందల అయ్యప్ప దేవస్థానాలు ఆంధ్రప్ర దేశ్లో ఉన్నాయని అన్నారు. కంచికచర్ల పట్టణంలో కూ డా అయ్యప్ప దేవస్థానం 18 మెట్లతో నిర్మించాలని భ క్తుల సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. అలాగే శివ సాయి క్షేత్రము నందు అయ్యప్ప స్వాములకు శివ స్వాములకు తిరుపతమ్మ దుర్గాదేవి స్వాములకు నిత్య అన్నదానం గత కొన్ని సంవత్సరా లుగా జరుగుతుందని కావున భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని అన్నా రు.

## నరసరావుపేటలో ఆర్ఎస్ఎస్ కార్యాలయం శంకుస్థాపన





**నరసరావుపేట, ప్రజాపాలన :** నరసరావుపేటలోని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యాలయ నిర్మాణానికి విరాళంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చేతులమీదుగా 50,000 చెక్కును అందచేస్తున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ. పార్లమెంట్ కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులోని అయ్యప్పస్వామి గుడివద్ద గురువారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రచారక్ భరత్ జీ,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు , ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గున్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యాలయనిర్మాణానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చేతులమీదుగా 50,000/- చెక్కును ఆర్ఎస్ఎస్ సంఘచాలక్ కొత్త రామకృష్ణ (సింధు రాము) కి అందచేయటం జరిగినది. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్టం చేయటానికి రంగిశెట్టిరామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విస్తృతంగా వార్డుల్లో పర్యటించి పార్టీని సామాన్య ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకుమాను కోటేశ్వరరావు, తాడికొండ బాబు, తవ్వా మల్లికార్జున్, అమ్మాజిలాని, తాడువాయి సతీష్, బీజేపీ బాషా, నాగారపు రామారావు, బెల్లంకొండ వేణు,పెనుగొండ హనుమంతరావు, కామినేని హనుమంతరావు, చల్లా కోటేశ్వర రావు పాల్గొన్నారు.

## కృష్ణానదీ జలాలను సద్వినియోగం చేసుకోవాలి



**జగ్గయ్యపేట – (ప్రజాపాలన) :** జగ్గయ్యపేట పట్టణ ప్రజలు కృష్ణా నదీ జలాలను త్రాగు నీరుగా రాష్ట్ర ప్రభుత్వం అందించటం కోసం మున్సిపల్ శాఖా మాత్యులు బొత్సా సత్యనారాయణ,ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సమక్షంలో త్రాగునీటి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్ తెలియజేసారు. జగ్గయ్యపేట పట్టణంలో సుమారు 7500 పంపు కనెక్షన్లున్నాయని ఆయన తెలియజేసారు. ఈ నెల 12 వ తేది నుండి పట్టణ ప్రజలకు త్రాగునీరుగా కృష్ణా జలాలను అందిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరు మున్సిపల్ నీటిని వృధా చేయ వద్దని,ప్రతి ఇంటిలో కనెక్షన్ పాయింట్ల ప్రకారం పంపు బిల్లులను విధించబడుతుందని,అవసరానికి మించి నీటిని వృధా చేసిన వారి య్నొక్క కనెక్షన్లను తొలగిస్తామని,మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్ తెలియజేసారు.సురక్షిత నీరుగా అమ్ముతున్న మినరల్ వాటర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,జగ్గయ్యపేట మున్సిపాలిటీ సురక్షితమైన మంచినీరు ప్రజలకు త్రాగునీరుగా అందిస్తున్న కృష్ణా జలాలను ప్రతి ఒక్కరు డ్రింకింగ్ వాటర్గా ఉపయ్గోగించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్ తెలియజేసారు.

## సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రారంభోత్సవం

**వేటపాలెం(ఒంగోలు) (ప్రజాపాలన) :** వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని రామన్నపేట గ్రామంలో, మండల పరిషత్ స్కూలులో, సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ విగ్రహానికి దాతలుగా కొత్తనగర్ గ్రామస్తులు, ఎస్.ఎం.సి చైర్మన్ గుత్తి దేవకినందన్‌రావు,వారి ధర్మపత్ని జ్యోతి, సుమారు అరవై ఐదువేల రూపాయల ఖర్చుతో, వీరి పెద్దలు గుత్తి శ్రీనివాసరావు, సుశీల పేరు మీద ఈ విగ్రహ స్థాపన జరిగినది. ఈ కార్యక్రమంలో



విగ్రహ దాత కుటుంబ సభ్యులు, స్కూలు స్థల దాతలు దేవన మార్కండేయులు, ప్రసాదు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస రావు, చిన్న మార్కండేయులు, అదే విధముగా స్కూలు హెడ్మాస్టర్ కర్ణ వరప్రసాద్, గాంధీ, నిర్మల, కృష్ణకుమారి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు బండ్ల బాబు, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ జీవితం ప్రపంచానికి దిక్సూచి : డాక్టర్ మొండితోక అరుణ కుమార్

**కంచికచర్ల, డిసెంబర్17, ప్రజాపాలన :** కంచికచర్లలోని అరుంధతి నగర్ నందు పాస్టర్ మాడుగుల రాజేష్ చేత నూతనంగా నిర్మించబడిన షాలేము ప్రార్థనా మందిర ప్రతిష్ట కార్యక్రమములినేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ అధ్యక్షత న జరిగినది. విజయవాడకు చెందిన పాస్టర్ విల్సన్ ప్రారంభించినారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన వైఎస్ఆ ర్ సీపీ రాష్ట్ర నాయకులు మొండితోక అరుణ్ కుమా ర్ మాట్లాడుతూ



ప్రతి క్రైస్తవుడు ప్రేమతో,తన్నుతాను తగ్గించుకుని, ఇతరులకు సేవ చేసి, జీవించాలని క్రైస్తవజీవితం ప్రపంచానికి దిక్సూచి అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కంచికచర్ల పట్టణ అధ్య క్షులు వేమా సురేష్, కంచికచర్ల మండల నాయకులు మార్తా శ్రీనివాసరావు, వేల్పుల ప్రశాంతి,శ్రీను,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు పాల్ శంకర రెడ్డి, హా నో కు, విల్సన్, శాంతయ్య, ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చర్చి నిర్వాహకులైన మా డుగుల రామ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథు లైన డాక్టర్ మొండితోక అరుణ కుమార్,కంచికచర్ల ప ట్టణ అధ్యక్షులు వేమా సురేష్, డాక్టర్ జార్జి ముల్లర్ ,పాస్టర్ విల్సన్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## మళ్లీ యాక్షన్ మూడ్లోనే పుష్ప




అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప సినిమా షూటింగ్ అదుగో ఇదుగో అంటూ ఎట్టకేలకు ఇటీవలే ప్రారంభం అయ్యింది. షూటింగ్ ను మారేడుమిల్లి అడవుల్లో మొన్నటి వరకు చేశారు. మొదటి షెడ్యూల్ లో ఎక్కువ శాతం యాక్షన్ సీన్స్ ను చిత్రీకరించారు. అందుకోసం అంతర్జాతీయ స్థాయి స్టంట్స్ మాస్టర్స్‌ను, టెక్నీషియన్స్ ను తీసుకు వచ్చారు. దాదాపు రెండు వారాలు కొనసాగిన ఆ షెడ్యూల్ ను ముగించేసిన సుకుమార్ తాజాగా హైదరాబాద్ లో పునః ప్రారంభించాడు. సినిమా కోసం వేసిన భారీ సెట్టింగ్ లో ప్రస్తుతం చిత్రీకరణ జరుపుతున్నారు. ఈ షెడ్యూల్ లో కూడా హీరోయిన్ పాల్గొనడం లేదు. మొదటి వారం నుండి పది రోజుల పాటు యాక్షన్ సన్నివేశాలనే అల్లు అర్జున్ మరియు ఫైటర్స్ పై చిత్రీకరించబోతున్నట్లుగా తెలుస్తోంది. సుకుమార్ లుక్ ను కొన్ని సీన్స్ కోసం మార్చాల్సి ఉందట. అందుకే మాస్ లుక్.. రఫ్ లుక్ కు సంబంధించిన సీన్స్ మరియు యాక్షన్ సన్నివేశాలను మొదటగా పూర్తి చేయాలని సుకుమార్ ప్లాన్ చేశాడు. అందుకే మొదటి రెండు షెడ్యూల్స్ లో మెజార్టీ పార్ట్ యాక్షన్ సన్నివేశాలే చేసినట్లుగా వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం తదుపరి షెడ్యూల్ లో రష్మిక మందన్నా పాల్గొనే అవకాశం ఉందని అంటున్నారు.

## వకీల్ సాబ్‌కు లీకేజీ ప్రాబ్లం.. తాజాగా మరొకటి..




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. 'ఆయనకు అభిమానులు ఉండరు.. భక్తులు మ్మాత్రమే ఉంటార'ని అంటుంటారు. అంతలా ఆరాధిస్తుంటారు ఫ్యాన్స్. అయితే.. పవన్ సీరియస్ పొలిటీషియన్ గా మారిన తర్వాత సినిమాలకు దూరమయ్యారు. అభిమానులను అలరించక దాదాపు మూడేళ్లైంది. ఇంత గ్యాప్ తరువాత పవన్ నటిస్తున్న చిత్రం "వకీల్ సాబ్". బాలీవుడ్ హిట్ చిత్రం "పింక్" రీమేక్ ఇది. శ్రీరామ్ వేణు దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. చాలా కాలం తర్వాత వస్తున్న పవన్ సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

**లీకుల బెడద..**

అయితే.. వకీల్ సాబ్ కు లీకుల బెడద తప్పట్లేదు. ఈ సినిమాకు సంబంధించిన చిత్రాలు లీకవుతూనే ఉన్నాయి. పవన్ కు సంబంధించిన ఆన్ లొకేషన్ ఇమేజెస్.. బయటకు వచ్చేసి శరవేగంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కరోనా లాక్ డౌన్ తర్వాత మొదలైన షూట్ కు సంబంధించిన ఫొటోలుకూడా తాజాగా లీకయ్యాయి.

**షేర్ చేస్తున్న అభిమానులు..**

ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పైగా వాటిని పవన్ అభిమానులే చాలా మంది జోరుగా షేర్ చేసుకుంటూ ఉండడం గమనార్హం. మరి ఆన్ లోకేషన్ నుంచి ఫొటోలు లీకవుతుంటే.. మూవీ మేకర్స్ ఏం చేస్తున్నారని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని సార్లు ఫొటోలు వీడియోలు లీకవుతున్నా.. వారు ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారో వారికే తెలియాలని అంటున్నారు.

## హీరోలకు ఒక రూలు హీరోయిన్లకు ఒక రూలా?



కోవిడ్ విలయం వల్ల టాలీవుడ్ తీవ్రంగా నష్టపోయింది. కేవలం నిర్మాతలే కాకుండా పంపిణీదారులు ఎగ్జిబిటర్లు తీవ్రంగా నష్టపోయారు. అందువల్ల క్రైసిస్ నుంచి బయటపడి తిరిగి కోలుకోవాలంటే దానికి పరిహారం కావాలన్నది ఇటీవల నిర్మాతల గిల్డ్ ప్రతిపాదన. అందుకు తగ్గట్టే స్టార్ల పారితోషికాల్లో 20శాతం కోత విధించి.. బడ్జెట్లను కుదించేలా రూల్ ని ప్రతిపాదించారు ఓ సమావేశంలో. 20 శాతం కోత పెట్టాలని యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రతిపాదించినా స్టార్లు ఎవరూ పట్టించుకోవడం లేదన్న గుసగుసా వినిపిస్తోంది. ప్రస్తుతానికి ఏ మేల్ స్టార్ కూడా వారి వేతనం తగ్గించలేదు. అలాంటప్పుడు నాయికల్ని తగ్గించమని అడగడం న్యాయమా? కారణం ఏదైనా కానీ.. నవతరం కథానాయిక రష్మిక మందన తన వేతనం తగ్గించుకోవడానికి నిరాకరిస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. వరుసగా అగ్ర కథానాయకుల సరసన నటిస్తున్న ఈ భామ పారితోషికం విషయంలో ససేమిరా అనేస్తోందట. ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్లలో నటించిన రష్మిక పారితోషికంలో ఎక్కడా తగ్గడం లేదు. సరిలేరు నీకెవ్వరు .. భీష్మ చిత్రాలకు తీసుకున్నదానికంటే మరో 30శాతం అధికంగానే డిమాండ్ చేస్తోందన్న గుసగుసా వైరల్ అవుతోంది. ఒక రకంగా చెప్పాలంటే రష్మికకు తెలుగులో ఫ్లాప్ అన్నదే లేకపోవడంతో నిర్మాతలే తనను లక్కీ ఛామ్ గా భావించి అవకాశాలిస్తున్నారు. అలాంటప్పుడు డిమాండ్ చేయడంలో తప్పేమీ లేదన్న వాదనా వినిపిస్తోంది. అయినా మేల్ స్టార్ అయితే ఒకలా ఫీమేల్ స్టార్ అయితే ఒకలా ట్రీట్ చేస్తారా? అన్న ప్రశ్న తలెత్తింది. శర్వానంద్ ఆడాళ్లు మీకు జోహార్లుకి కమిటైన రష్మిక పెద్ద చెక్ అందుకుంటోందట. అలాగే అఖిల్ - సురేందర్ రెడ్డి సినిమాకి పెద్ద ఫ్యాట్ చెక్ డిమాండ్ చేసిందని దానికి నిర్మాతలు సిద్ధమే అన్నారని పుకార్ వినిపిస్తోంది. మరి వీటన్నిటిపైనా రష్మిక స్పందిస్తుందేమో చూడాలి.

## సిగ్గు పడుతూ క్లీవేజ్ షో



ఆర్ ఎక్స్ 100 ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్ సోషల్ మీడియాలో ఎప్పుడు కూడా ట్రెండ్ అవుతూనే ఉంది. ఈ అమ్మడు ప్రస్తుతం సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లను కూడా చేస్తూ బిజీ బిజీగా ఉంది. సినిమాలు సక్సెస్ కాకున్నా కూడా ఈమె ఫొటో షూట్ లతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ వస్తుంది. హీరోయిన్ గానే కాకుండా ఐటెం సాంగ్ లకు కూడా ఓకే చెబుతూ అందాల ప్రదర్శణ విషయంలో ఏమాత్రం మొహమాటం పడకుండా వ్యవహరిస్తున్న ఈ అమ్మడు తాజాగా షేర్ చేసిన ఈ ఫొటోలు మరింతగా ఈ అమ్మడిపై యూత్ ఆడియన్స్ కు అభిమానం కలిగేలా చేస్తున్నాయి. ఈ ఫొటోల్లో సిగ్గు పడుతున్న పాయల్ రాజ్ పూత్ క్లీ వేజ్ షో తో వావ్ అనిపిస్తుంది. క్లీవేజ్ షో విషయంలో గతంలోనే ఈమె బోల్డ్ ఫొటోలను షేర్ చేసింది. కాని ఈసారి మాత్రం ఇంకాస్త ఎక్కువ అన్నట్లుగా అనిపిస్తుంది. ఈ అమ్మడి అందాల ప్రదర్శణ అందరిని ఆకట్టుకుంటుంది. ముందు ముందు ఈ అమ్మడి అందాల ప్రదర్శణ మరెంత దూరం తీసుకు వెళ్తుందో చూడాలి. ఇన్ స్టా గ్రామ్ ఫాలోవర్స్ ను పెంచుకునేందుకు ఈ అమ్మడు చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఇది అంటున్నారు.

## హాట్ సింగర్ కం నటిని వెంటాడిన కొంటె అభిమాని



అభిమానం హద్దు మీరితే అంతేగా. ఆ హాట్ సింగర్ ని సదరు అభిమాని తనదైన శైలిలో అటకాయించాడు. నువ్వే నా కల.. నా జీవితం.. నా స్వర్గం .. నా సర్వస్వం అంటూ తన్మయంతో తపించిపోతూ వెంటపడ్డాడు మరి. ఇంతకీ ఎవరి వెంట పడ్డాడో చెప్పాల్సిన పనే లేదు. ఇదిగో ఇక్కడ కనిపిస్తున్న హాట్ సింగర్ కం నటి షామా శికందర్ గురించి అతడు అంతగా తపించిపోయాడు. లేటెస్ట్ గా షామా ఇన్ స్టాలో ఓ అందమైన ఫోటోని షేర్ చేసి అదిరిపోయే వ్యాఖ్యా నాన్ని జోడించగా దానికి అతడు ఫిదా అయిపోయి అలా స్పందిం చాడు. గడిచిన కాలంలో మీరు ఎలా మ్యానేజ్ చేసారో దానికి గర్వ పడండి. మీరు పోరాడిన నిశ్శబ్ధ యుద్ధాలు.. మిమ్మల్ని మీరు వినయంగా మార్చుకోవాల్సిన క్షణాలు.. మీ స్వంత కన్నీళ్లను తుడిచివేసి... ప్రతిదానికి ధీటుగా నిలవండి. మీ బలాన్ని పెంచుకోండి అంటూ షామా స్వీట్ మెసేజ్ ఇచ్చింది ఇన్ స్టాలో. ఇక షామా షేర్ చేసిన ఫోటోలకు మంత్రముగ్ధం అయి న వేరొక అభిమాని వావ్ నైస్ స్మైల్ .. అందమైన రాణి .. చక్కని హెయిర్ స్టైల్.. మంచి కళ్ళు.. నిజంగా రాణి నైస్ డ్రెస్ బాగుంది.. అంటూ మైమరిచి పోయాడు. మీకు సరే అనిపించేలా నా దగ్గర మధురమైన పదాలు ఉండ కపోవచ్చు.. నా దగ్గర బంగారం.. వజ్రాలు ఉండకపోవచ్చు ..కానీ నిన్ను పట్టుకోవడానికి నా చేతులు ఉన్నాయి .. మీ మాట వినడానికి చెవులు ..రోజూ మిమ్మల్ని చూడటానికి కళ్ళు ఉన్నాయి. ప్రతి సెకను నిన్నే ప్రేమిస్తున్నాను... నేను నీకు మొదటి కలయికలో ముద్దు లేదా ప్రేమ కాకపోవచ్చు కానీ నేను మీ చివరి తేదీకి ప్రతిదీ అవ్వాలను కుంటున్నాను.. అంటూ ప్రేమకవిత్వంతో షామా అందానికి ఫిదా అయిపోతూ హీటెక్కే కవిత లు చెప్పాడో ఫ్యాన్స్. 40 వయసు లోనూ అగ్గి రాజేస్తు న్న షామాకు అంతకంతకు ఫాలోయింగ్ విపరీతంగా పెరిగిపోవడానికి ఇన్ స్టాలో తను షేర్ చేసే బికినీ ఫోటోలేననడంలో ఎలాంటి సందేహం లేదు.

## ఈ అమ్మడికి బిబితో బాగానే కలిసొచ్చింది



తెలుగు బిగ్ బాస్ గత మూడు సీజన్ ల్లో కంటెస్టెంట్స్ గా పాల్గొన్న సెలబ్రెటీల్లో ఏ ఒక్కరికి కూడా స్టార్ డం అయితే రాలేదు. ఒక్కరు ఇద్దరు కెరీర్ లో పర్వాలేదు అనిపించుకుంటూ ఉండగా మరి కొందరు మాత్రం బిగ్ బాస్ తర్వాత మరింతగా డల్ అయ్యారు. బిగ్ బాస్ సీజన్ 3 విన్నర్ రాహుల్ సిప్లిగంజ్ ఒక్కడే బిబి క్రేజ్ తో బాగా పాపులారిటీని దక్కించుకోవడంతో పాటు కొత్త ఆఫర్లు పొందాడు. ఇక ఈ సీజన్ లో కంటెస్టెంట్ అయిన దివి హీరోయిన్ అవ్వాలనే కోరిక తీరుతుంది. బిగ్ బాస్ తో ఈ అమ్మడికి బాగానే పాపులారిటీ మరియు ఫేమ్ దక్కింది. అందుకే ఈమెను వెబ్ సిరీస్ ల్లో మరియు సినిమాల్లోకి తీసుకునేందుకు పలువురు ముందుకు వచ్చారట. ఇటీవల దివి సోషల్ మీడియా ఫొటో షూట్ లు రచ్చ రచ్చగా ఉన్నాయి. ఆమె ఫొటో షూట్స్ తో ఉత్తరాది ముద్దుగుమ్మలను కూడా మైమరపిస్తుంది. సొట్టబుగ్గల ఈ సుందరికి పలువురు ఫిల్మ్ మేకర్స్ ఆఫర్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. అయితే వచ్చే ప్రతి ఒక్క ఆఫర్ ను ఒప్పుకోకుండా ఇప్పటి వరకు ఈమె రెండు సినిమాలను కమిట్ అయ్యిందట. త్వరలోనే ఆ సినిమాల వివరాలను నిర్మాతుల వెల్లడించబోతున్నట్లుగా స్వయంగా దివి పేర్కొంది. వాటి తర్వాత దివికి మరింత పాపులారిటీ దక్కి తెలుగులో వరుసగా సినిమాలు చేస్తుందేమో చూడాలి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com